


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

గురువారం 21 ఆగస్టు 2025

పేజీలు - 08




# అభివృద్ధి లేదు..

# అవినీతి తగ్గలేదు..

### మాజీ మంత్రి డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి కూటమి ప్రభుత్వం పై పలు విమర్శలు గుప్పించారు. బుధవారం తన స్వగృహం నందు నిర్వహించిన సమావేశంలో డి.ఎల్. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అవినీతి తగ్గలేదనీ అభివృద్ధి అనేది కానరావడం లేదనీ విమర్శలు గుప్పించారు. ఖాజీపేటలో తాను నివసిస్తున్న వీధిలోని సిమెంట్ రోడ్డు గుంతలు పడి వర్షపు నీళ్లు నిలబడి నడవడానికి సైతం ఇబ్బందిగా మారిందని మాజీ మంత్రి స్వవీధిలోని రోడ్ల పరిస్థితులు ఇలా ఉంటే మిగతాచోట్ల ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవాలని అన్నారు. తాను ఏ పార్టీకి మద్దతుగా మాట్లాడటం లేదనీ ఎవరిని కించపరచాలన్న ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహించటం లేదనీ సమాజంలో జరుగుతున్న పరిణామాలను నోరు విప్పకపోతే తప్పు చేసిన వారమైతామని ఆవేదనతో వాస్తవాలను తెలియచేస్తున్నాని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే చంద్రబాబు నేల విడిచి సాము చేస్తున్నట్లు ఉంది అని అన్నారు. తెదేపా నాయకులు జగన్ పాలనలో అభివృద్ధి లేదు మా ప్రభుత్వంలో అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ఇచ్చామని తెలియచేసారనీ అభివృద్ధి ఏం జరిగిందనేది నా ఇంటి ముందు ఉండే రోడ్డును ..మిగతా 2పేజీలో

# జిల్లా సారథ్యం ఎవరికి?



**పాతవారిని కొనసాగిస్తారా?.. కొత్తవారికి అవకాశం ఇస్తారా?..**

- త్వరలో టీడీపీ జిల్లా సారథులను ఎంపిక చేయనున్న పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు
- ఆర్.శ్రీనివాసరెడ్డి కాదంటే ఇంకెవరు..
- సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి పేరు పరిశీలన?
- సెప్టెంబర్ 3లోపు పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి
- స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన అధిష్టానం

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో భారీ ప్రక్షాళనకు ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పించారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులేస్తున్నారు. మహానాడు నాటికే నియోజక వర్గ, జిల్లా కమిటీలతో పాటు రాష్ట్ర కమిటీని నియమించాలని భావించిన సాధ్యం కాలేదు. దీంతో సెప్టెంబర్ 3 లోపు ఈప్రక్రియ పూర్తి చేయాలని అధినేత నిర్ణయించారు. అందులో భాగంగా పార్టీ జిల్లా సారథులను ఎన్నుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఈ తంతు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కడప జిల్లా సారథ్య బాధ్యతలపై చర్చ సాగుతోంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) కొనసాగుతున్నారు. తిరిగి ఆయననే కొనసాగిస్తారా? కొత్తవారికి అవకాశం ఉంటుందా? అనే దానిపై జిల్లా టీడీపీ వర్గాల్లో ఒకింత ఆసక్తి నెలకొంది. ఒకవేళ మార్పు చేయాలని అధినేత ఆలోచిస్తే జిల్లా పార్టీని లీడ్ చేయగలిగే నాయకుడెవరు. అధిష్టానం మదిలో ఉన్నదెవరు అంతుబట్టడం లేదు. జమ్మలమడుగు నియోజక వర్గ ఇంఛార్జి సి.భూపేష్ సుబ్బరామిరెడ్డితో పాటు మరో ఎమ్మెల్యే పేర్లు జిల్లా నేతల్లో చర్చ జరుగుతోంది.

సెప్టెంబర్ నెల 3లోపు తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టారు. ఈనెల 25లోపు నియోజక వర్గ ఎన్నికలు పూర్తి చేయాలని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జీలను ఆయన ఇప్పటికే ఆదేశారు. ఆ తరువాత జిల్లా కమిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. పార్టీని జిల్లాలో సమర్థవంతంగా నడపగలిగే నాయకునికి జిల్లా అధ్యక్షబాధ్యతలు కట్టబెట్టి ఆ తరువాత జిల్లా స్థాయి నేతలకు అందులో అవకాశం కల్పిస్తారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు.. నీటి సంఘాల అధ్యక్షుల ఎన్నిక.. మహానాడుతో పాటు ఇటీవల జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల విజయంతో జిల్లా టీడీపీలో నూతనోత్సాహం మిగతా 2పేజీలో

## జిల్లా నేతలతో బాబు భేటీ

**ఉప ఎన్నికల్లో విజయంపై అభినందనలు**

**మరింత ఉత్సాహంగా పని చేయండి..**

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయ దుందుబి మోగించిన జిల్లా టీడీపీ నేతలను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఈ విజయం కూటమిలో నూతన ఉత్సాహం నింపింది. బుధవారం సాయంత్రం విజయవాడ మంగళగిరిలో కడప, అన్నమయ్య జిల్లా నేతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఈ ఉపఎన్నికతో వదిలేయకుండా టీడీపీని పులివెందులలో మరింత పటిష్టం చేసేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 7 సీట్లు కట్ట బెట్టారు. ప్రస్తుత ఉపఎన్నికల్లో కూడా రెండు ..మిగతా 2వపేజీలో

# త్వరలో మండలాల్లో..

# సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు!

**60 రోజుల్లో నిర్మాణాలు పూర్తి, 90 రోజుల్లో నిర్వహణలోకి రావాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్.. 90 రోజుల్లోనే జిల్లాలోని అన్ని మండలాల్లో అమలులోకి రానున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్‌గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవన నిర్మాణాల ప్రణాళిక, డిజైన్ల గురించి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితిసింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ ..మిగతా 2పేజీలో

## భారత మహిళల వరల్డ్ కప్ జట్టుకు

# ఎంపికైన శ్రీ చరణీ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న నల్లపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె నల్లపు రెడ్డి శ్రీచరణి క్రికెట్ లో భారత మహిళా వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైంది. వీరపునాయునిపల్లె మండలంలోని యర్రంపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, రేణుక దంపతుల కుమార్తె నల్లపు రెడ్డి శ్రీచరణి ఆర్టీపిపి లోనే డిఏవి స్కూల్లో పదవ తరగతి చదువుతున్న సమయంలో ఖోఖో, లాంగ్ జంప్‌లలో అండర్-14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో పతకాలు గెలుచుకుంది. ఇంటర్ చదివే ..మిగతా 2పేజీలో

## నేర నియంత్రణకు....

# కృషి చేయాలి




..వార్త 3పేజీలో

# అభివృద్ధి లేదు.. అవినీతి తగ్గలేదు.

(మొదటి పేజీ తరువాయి)

మైదుకూరు పరిధిలోని సర్వయపల్లి రోడ్డు చూస్తే అర్థమవుతుంది అని అన్నారు. అభివృద్ధి ఎక్కడ జరుగుతుంది నిధులు ఎక్కడికి పోతున్నాయి పేరుకే చెబుతున్నరా అన్నది తెలియాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వచ్చి దాదాపు సంవత్సరము నాలుగు నెలలు అవుతున్న ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవు. అధికారులను అడిగితే వచ్చే మార్చినాటికీ మం జూరవుతాయని చెబుతున్నారని ప్రజలు అంటున్నారు. చేనేత కార్మికులు మగ్గాల ద్వారా వస్త్రాలు నేసి ఆప్కోకు ఇచ్చే పనిచేయడం లేదు. వాటం టమ్ వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్, వాట్సప్ గవర్నెన్సలను ప్రభుత్వం తీసుకొచ్చింది. వాట్సాప్ గవర్నెన్స్ అంటే ఒక్క రూపాయి లంచం లేకుండా పనిచేయడం వాట్సాప్ గవర్నెన్స్ అమలుకు నోచుకోనప్పుడు దానివల్ల ప్ర యోజనం ఉండదనీ వ్యాఖ్యానించారు. ఇక అవినీతి విషయానికి వస్తే అవి నీతి ఎక్కడా తగ్గలేదనీ నాకు తెలిసిన ఒక వ్యక్తి ఒక పని మీద తాహసిల్దార్ ఆఫీస్‌కి వెళ్లే పని పూర్తి చేయడానికి లక్ష యాభై వేల రూపాయలు లంచం అడిగితే అద్వాన్నా కొంత ఇచ్చాడనీ అవినీతి ఎక్కడ తగ్గిందనీ ప్రశ్నిం చారు. గిరిజన ప్రాంతాల్లో పారాసిటమల్ మాత్ర లేక చనిపోయిన పరిస్థితి ఉందనీ పారాసిటమాల్ మాత్ర ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందనీ హిందూ పేపర్ చెప్పకనే చెప్పిందనీ ఈ విషయం పై ప్రభుత్వానికి లేఖ రాశా మెయిల్ చేశా స్పందన లేదన్నారు.ఆరోగ్యశాఖ మంత్రి గిరిజన ప్రాంతాల్లో తొంగి చూసిన పరిస్థితి కూడా లేదన్నారు ఈమధ్య కస్తూరిబా సిబ్బందికి దాదాపు 44 మందికి జీతాలు గత నవంబర్ నెల నుండి రావడం లేదనే సమస్య తన దృష్టికి వచిందనీ, కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో ఎంపికైన ఈ అభ్యర్థులు జీతాలకు ఎమ్మెల్యేల ఇంటివద్ద పడి గాపులు కాయాల్సిన అవసరం వచిందని, మంత్రిగారి సంతకం పెడితేనే జీతాలు వస్తాయని అధికారులు చెబుతున్నారట.. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి పలుమార్లు అధికారులకు చెప్పిన చేయలేదనీ ఎమ్మెల్యేలు సంతకాలు పెట్టాలన్న కారణంతో నిలుపుదల చేశార ఉద్యోగాలకు నోటిఫి కేషన్ ఇచ్చేటప్పుడే ఎమ్మెల్యేల కాళ్లు పట్టుకోవాలి జీతాలకు వాళ్ళ సంతకా లు కావాలనీ ప్రకటన ఇవ్వండనీ ఎద్దేవా చేశారు. ఈ ఉద్యోగుల సమ స్యపై సీఎంకు లేక రాశాను కానీ స్పందన లేదని దీంతో వారిని కోర్టుకు వెళ్ళమని చెప్పానని అన్నారు. శెట్టివారిపల్లి, ఎల్లంపల్లి, చిన్నయ్య గారి పల్లి లో బోగస్ పెన్షన్లు కొనసాగించి నిజమైన వారి పెన్షన్లు రద్దు చేశారంటు న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పుడు ఒకటి కూడా కొత్త పెన్షన్ మం జూరు కాలేదని ఆరోపించారు. సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో ఒక సమస్య కూడా పరిష్కారం కావడం లేదన్నారు. అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హులకు పెన్షన్లు కొనసాగిస్తున్నారు అన్న విషయం చెబుతున్నారు. పెన్షన్లు కొనసాగించేందుకు బ్రోకర్లు కూడా ఉన్నారన్నారు. ఈ సమస్యలన్నిటికీ ఎమ్మెల్యేది తప్పా..ప్రభుత్వానిది తప్పా.. ఓట్లు వేసిన ప్రజలది తప్పా.. ఆలోచించుకోవాలని అన్నారు. ఓట్లు వేసిన పాపానికి ప్రజలు రోజు ఎందుకు ఏడవాలని ప్రశ్నించారు.నా ఇంటి వద్ద ఇలా ఉంటే నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంటుందని నేను అనుకుం టున్నారు. గత పాలకుల పాలనకు నేటి పాలకుల పాలనకు నా దృష్టిలో..తేడా లేదని దాబాలు రోడ్డు వెంబడి ఉంటాయి వాటిని కూల్చారని ఇటువంటి కక్ష సాధింపు మంచి పద్ధతి కాదని హితవు పలికారు. చంద్రబాబు పేరు రావాలని పోలవరం నుంచి బనకచర్ల ప్రాజెక్ట్ చేప ట్టారు. చంద్రబాబు రాజోలు నుండి నీరు ఇస్తానని 3000 కోట్ల విలువ చేసే హామీలు ఇచ్చారు. రాజోలుకి ఇచ్చే 1000 కోట్లు లేనప్పుడు 80 వేల కోట్ల బనకచర్ల ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన పనులు ఏమీ జరగడం లేదన్నారు. అలగనూరు ప్రాజెక్టు గురించి ఒప్పు కుంటాము కానీ ముందు రాజోలి గురించి ఎందుకు ఆలోచించలేదన్నారు. పోలవరం బనకచర్ల మరో కాళేశ్వరం అవుతుంది..రిజర్వాయర్లలో నీళ్లు పెడితే సరిపోదు ఆయకట్టు అభివృద్ధి చెందాలి..రిజర్వాయర్లు నిండితే మీ ప్రాంతంలో చెరువులకు నీటిని నింపుతామని జీవో ఇవ్వండి. వైసిపి లో చలామణి అయిన నేతలు నేడు అధికార పార్టీలో చేర్చుకోవడం మంచి పద్ధతి కాదు అని అన్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు ఫ్యాక్స్ మిషన్ పెట్టి ఫిర్యాదులను పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదనీ.. మంచి పనులు చేస్తేనే ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యాను అనీ ప్రజలకు సేవచేసి మంచిపేరు తెచ్చుకోవాలనీ నాయకు లకు సూచించారు.

# జిల్లా నేతలతో బాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

స్థానాల్లో టీడీపీని గెలిపించారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో ఉన్నారు. ప్రజల వద్దకు వెళ్ళండి. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయో లేదో తెలుసుకోండి. అర్హులకు అందేలా చూడాలని బాబు నేతలకు సూచించారు. వైసీపీ నాయకులు రాష్ట్ర అభివృ ద్ధిని చూసి ఓర్వలేక అమరావతిపై ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వంపై, సూపర్ 6పథకాలపై చేసే తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొ ట్టాలని సీఎం బాబు ఆదేశించారు. ఈ సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూ రో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి తోపాటు జిల్లా నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సారథ్యం ఎవరికి?

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత కొద్ది మాసాలు జిల్లా నేతల మధ్య తీవ్ర విభేదాలున్నా ప్రస్తుతం అంతా సర్దుకున్నట్లుంది. ఏకతాటిపై కనిపిస్తున్నారు. అంతర్గతంగా ఆధిపత్యపోరుకు ప్రయత్నిస్తున్నా అది ఎక్కడ బయటపడకుండా నేతలు జాగ్రత్త పడుతున్నారు. జిల్లా ఎమ్మెల్యేలు, నేతల పనితీరును అధినేత బాబు, మంత్రి నారా లోకేష్ కూడా పలు సందర్భాల్లో ప్రశంసించారు. అయితే, జిల్లా కమిటీల ఎన్నిక నిర్వహించాలని అధిష్టానం ఆదేశించటంతో.. ప్రస్తుతం కడప జిల్లాకు సంబంధించిన కసరత్తు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈనెల 19న జిల్లా నేతలతో అధినేత బాబు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా సారథ్యంపై ఎమ్మెల్యేలు, ఇతర నేతల అభిప్రాయం కూడా తీసుకునే అవకాశం ఉంది. కానీ అనివార్య కారణాల రీత్యా సమావేశం రద్దయింది. అయితే ఈనెల 20న తిరిగి మంగళగిరి పార్టీ ఆఫీసులో జిల్లా నేతలతో సమావేశమయ్యారు. పులివెందుల, ఒంటిమిట్ట ఫలితాల నేపథ్యంలో నేతలను అభినందించారు. ప్రస్తుతం జిల్లా పార్టీని నడిపించే రథసారథులను ఎంపిక చేయాలని భావిస్తుండటంతో ప్రజాప్రతినిధుల అభిప్రాయం ఎలా ఉన్నా.. అధిష్టానం మాత్రం పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అదేవిధంగా పార్టీ అధిష్టానం ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ తమ దృష్టిలో ఉన్న వారి పేర్లను పేర్కొంటూ అభిప్రాయ సేకరణ జరిపే అవకాశం ఉంది. గతంలో ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలోనూ ఈ విధానాన్ని అధిష్టానం పాటించింది.

**సమర్థవంతంగా నడుపుతున్న వాసు..**

ప్రస్తుతం కడప జిల్లా అధ్యక్షులుగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు) కొనసాగుతున్నారు. ఆర్థిక, అంగబలమున్న నేత. ఈయనకు సౌమ్యుడిగా ముద్ర ఉంది. ఎవరినీ నొప్పించకుండా పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. వాసుతో ఎవరికీ ఇబ్బందులు లేవు. అసంతృప్తులు కానీ, వర్గ విభేదాలు కానీ రాకుండా చూడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒకవేళ ఒకటిఅరా ఇబ్బందులు తలెత్తినా ఆయనే కొంత చొరవ తీసుకుని సర్దుబాటు చేసుకోవడం జరుగుతోంది. అధిష్టానానికి విధేయులుగా ఉంటూ జిల్లాలో పార్టీని సమన్వయంతో ముందుకు నడిపిస్తున్నారు. కడప జిల్లాలో పార్టీ నాయకత్వ బాధ్యతలు అంత సులువు కాదు. వైసీపీ అధినేత వైయస్.జగన్ కూడా ఇదే జిల్లా వాసి. దీంతో వైసీపీని ఢీకొడుతూ టీడీపీ జెండాను రెపరెపలాడించడం కత్తిమీద సాములాంటిదే. జిల్లా పార్టీ అధ్యక్షులుగా వాసు పెత్తనం చలాయించలేదన్న అభిప్రాయం పార్టీ మెజారిటీ నాయకులలో ఉంది. ఒకరిద్దరు అసంతృప్తి వ్యక్తం చేయడం సహజమే. ప్రస్తుతం జిల్లా నాయకత్వం మొత్తం ఏకతాటిపై ఉన్నట్లు కనిపిస్తోంది. ఈయన నాయకత్వంలోనే గత అసెంబ్లీ ఎన్నికలు, నీటిసంఘాలు, మహానాడు, జడ్పీటీసీ ఉప ఎన్నికలను టీడీపీ జిల్లాలో ఎదుర్కొంది. అద్భుత ఫలితాలు సాధించింది. దశాబ్దాల తరువాత పార్టీ జిల్లా కేంద్రంలో సొంత కార్యాలయాన్ని నిర్మించుకోగలిగింది. జిల్లాలోని అన్ని నియోజక వర్గ ముఖ్యనేతలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులను సైతం పేరుతో పిలిచేంత చనువు. ఈ నేపథ్యంలో పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికల నిర్వహించాలని భావిస్తోంది. ప్రస్తుతం శ్రీనివాసరెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఉంటూనే పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఆయన సతీమణి ఆర్.మాధవీరెడ్డి కడప ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడి మార్పుపై ఆ పార్టీ నేతల మధ్యనే చర్చ మొదలైంది.

**సమర్థనాయకుడెవరు?..**

ఒకవేళ వాసును పొలిట్‌బ్యూరో సభ్యుడిగా పరిమితం చేస్తే జిల్లా పార్టీని సమర్థవంతంగా నడిపే నాయకుడు ఎవరా? అంటూ అధిష్టానం ఆలోచనలో పడింది. జిల్లా నాయకత్వం అంటే ఆశామాషీ కాదు. విపక్షాల వ్యూహాలకు తగినట్టుగా రాజకీయ తంత్రాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్లగలిగే వారు అవసరమన్నది అధిష్టానం ఆలోచనగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రజా ప్రతినిధులుగా ఉండే వారు పార్టీ నిర్మాణానికి పెద్దగా కృషి చేయలేని పరిస్థితి ఉంటుంది. పార్టీని సంస్థాగతంగా నిర్మించాలంటే.. పూర్తి స్థాయిలో పనిచేయగలిగేవారినే తీసుకోవాలన్నది అధిష్టానం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. నేతల అభిప్రాయాలు తెలుసుకుంటూనే వారు అధిష్టాన నిర్ణయానికి అనుకూలంగా పని చేసేలా ఒప్పించగలిగే నేర్పు ఉండాలి. అవసరమైతే వారిని కంట్రోల్ చేయగలగాలని కార్యకర్తల అభిప్రాయం. ఆ స్థాయి నేత కోసం అధిష్టానం సర్వే మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం కడప పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన జమ్మలమడుగు నాయకుడు సి.భూపేష్ సుబ్బరామిరెడ్డి పేరుపై జిల్లా నేతల్లో చర్చ జరుగుతోంది. యువకుడు, ఉత్సాహవంతుడు కావడంతో పాటు పార్టీకి పూర్తి సమయాన్ని కేటాయించగలడని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అదేవిధంగా మరో ఎమ్మెల్యే పేరును కూడా అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. కానీ.. సీనియారిటీ, పార్టీని నడపగలిగే చాకచక్యం, త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి. వాటికి పార్టీని సమర్థవంతంగా నడపగలిగే సామర్థ్యం ఉండాలి. వీటన్నింటిని అధిష్టానం పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. దీంతో జిల్లా అధ్యక్షుడు ఎవరు? అనేది ఊహకు కూడా అందడం లేదు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మళ్లీ జిల్లా పార్టీ అధ్యక్షులుగా సేవలు అందించటానికి సుముఖంగా ఉన్న ఆర్.శ్రీనివాసరెడ్డిని కొనసాగిస్తారా?.. లేక కొత్తవారికి అవకాశం కల్పిస్తారా? అనేది తేలాల్సి ఉంది.

# త్వరలో మండలాల్లో.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్లు!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ వారు రూపొందించిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణాల డిజైన్లను పవర్ పాయింట్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా రూపుదిద్దుకోనున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణాలు అన్ని మండలాల్లో ఒకే డిజైన్ తో ఉండాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఇప్పటికే.. కడప నగరంలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని, అదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని మండలాల్లో స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందించే లక్ష్యంగా ప్రతి మండలంలో ఒక ప్రధాన పాఠశాలలో సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. ఈ షెడ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి 60 రోజుల్లో సివిల్ వర్క్ పూర్తి చేసి, మరో 15 రోజుల్లో అన్ని రకాల పరికరాలను ఏర్పాటు చేసి ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు. ఈ నిర్మాణ ప్రక్రియ మొత్తం 90 రోజుల్లోపే పూర్తి చేసి.. కిచెన్ షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, డీఈవో శంశుద్దీన్, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, హౌసింగ్ పీడీ రాజా రత్నం, ఏపీఐ యంగ్ ప్రొఫెషనల్స్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత మహిళల వరల్డ్ కప్ జట్టుకు ఎంపికైన శ్రీ చరణి

(మొదటి పేజీ తరువాయి)

రోజులలో క్రికెట్ పై ఆసక్తి పెంచుకొని శ్రీచరణి క్రికెట్ గ్రౌండ్‌లో అడుగు పెట్టింది. ఆ విధంగా ఆటలో తనను తాను మెరుగు పరుచు కుంటూ ఆల్ రౌండర్ గా నిలిచింది. మహిళల ప్రీమియర్ లీగ్ 2025 లో నిర్వహించిన మినీ వేలంలో శ్రీ చరణి ఎంపిక చేసుకోవడానికి ఫ్రాంచైజర్లు పోటీపడ్డారు. ఢిల్లీ క్యాపిటల్స్ మెరుగైన శిక్షణ కోసం కడపకు చెందిన మాజీ రంజీ క్రీడాకారుడు సురేష్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న సురేష్ క్రికెట్ అకాడమీ లో శిక్షణ పొందుతూ ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

**సత్తా చాటేలా..**

2021లో అండర్ -19 ఛాలెంజర్ ట్రోఫీలో ఇండియా - సి జట్టుకు ప్రాతినిధ్యం వహించిన శ్రీచరణి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. బిసిసిఐ సీనియర్ అంతర్ రాష్ట్ర మహిళా క్రికెట్ మ్యాచ్ లలో ఆంధ్ర జట్టుకు ప్రా తినిధ్యం వహించి కర్ణాటక జట్టుపై 7 వికెట్లు , అండర్ -23 మ్యాచ్లో రాజస్థాన్ జట్టుపై 5 వికెట్లు తీసి ఉత్తమ ప్రతిభ కన బరిచింది. లెఫ్ట్ ఆర్మ్ బౌలర్‌గా, లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్మెన్ ఉమెన్ గా రాణిస్తున్నటముతో ఉమెన్ టీ -20 పోటీల్లో ఆంధ్ర జట్టుకు ప్రాథమిక వహించి అవకాశం లభించింది.

**భారత మహిళల వరల్డ్ కప్ జట్టుకు ఎంపిక**

యర్రంపల్లి నుంచి ఢిల్లీ వరకు తన సత్తా ప్రతిభ చాటుతూ భారత మహిళా క్రికెట్ జట్టుకు లో ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచింది. ప్రస్తుతం భారత మహిళా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ వహిస్తూ భారత మహిళల వరల్డ్ కప్ జట్టు కు శ్రీ చరణ్ ఎంపికైంది.






# మా గ్రామాల పరిధిలో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వద్దు




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పెద్దనపాడు, వై కోడూరు గ్రామాల మధ్య పెద్దనపాడు గ్రామ పరిధిలో ఉన్న భూమిలో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయొద్దంటూ ఆ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. బుధవారం జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల మండల తాహసిల్దార్ శోభన్ బాబు, ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణిలు స్థల పరిశీలన చేశారు. సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయనున్న స్థలం పెద్దన పాడుకు, వై కోడూరుకు మధ్య ఉంది, పెద్దనపాడు గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 247లో 4. 90 ఎకరాల భూమిని ఎర్రగుంట్ల మున్సిపాలిటీ సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటుకు కోర్టు అనుమతించింది .అందుకు సంబంధించిన కోర్టు నుంచి ఆదేశాలు కూడా వచ్చాయని ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు, ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి లు తెలియజేశారు అందులో భాగంగానే ఆ స్థలం పరిశీలించిన నిమిత్తం జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ సారధ్యంలో రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు పరిశీలనకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ మా గ్రామాలా పరిధిలో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ చెత్తాచెదారం నిలువ కోసం ఏర్పాటు చేయనున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇక్కడ వద్దంటూ అడ్డుకున్నారు. మొదట్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అంటారు...తరువాత డంపింగ్ యార్డ్ గా మార్చుకొని ఎర్రగుంట్లల్లో ఉన్న చెత్త చెదారం వ్యర్థ పదార్థాలు అన్నిటినీ ఇక్కడ డంపు చేస్తారు. దీని వల్ల వీటి సమీపంలో ఉన్న వ్యవసాయ భూములలోకి ప్లాస్టిక్ కవర్లు చెత్తాచెదారం వచ్చి పడతాయని గ్రామస్తులు వాపోయారు. కావున మా గ్రామాల పరిధిలో ఎర్రగుంట్ల మున్సిపాలిటీ కి సంబంధించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వద్దంటూ వారు ఆక్షేపణ చెప్పారు. దీంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు పూర్తి నివేదిక అందజేస్తామంటూ అక్కడి నుంచి అధికారులు వెళ్లారు.

# మూడ విశ్వాసాలు నమ్మకూడదు

## జనవిజ్ఞాన వేదిక నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** జాతీయ శాస్త్రీయ దృక్పథం దినోత్సవం,"సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల నందు శాస్త్రీయ దృక్పథా దినోత్సవం బుధవారం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ , జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ . ఎస్. సి .దుర్గన్న మాట్లాడుతూ విద్యార్థులు ప్రజలు అందరూ కూడా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయతను అలవర్చుకోవాలని కోరారు అదేవిధంగా సైన్స్ ద్వారా సమాజం ముందుకు వెళుతుందని భారతదేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందుతూ ఉందని తెలియజేశారు మండల అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ మూడ విశ్వాసాలు అంద నమ్మకాలు వదిలేసి సైన్స్ పైన అవగాహన పెంచుకొని ఎందుకు సాగాలని తెలిపారు. జెవివి జిల్లా కోశాధికారి సుబ్బయ్య మాట్లాడుతూ భౌతిక వాది మహారాష్ట్రలో జన్మించిన ప్రచార ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన నరేంద్ర దబోల్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా పీపుల్ సైన్స్ నెట్వర్క్ వారి యొక్క ఆలోచనతో ఈయన యొక్క మరణ దినాన్ని జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా ఎప్పుడైతే మనం శాస్త్రీయత అలవాటు చేసుకున్నట్లయితే అన్ని రంగాలలో ముందుకు వెళ్లగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురులాల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

# క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**




**పులివెందుల,మేజర్‌న్యూస్:** క్రైస్తవులపై, చర్చిలమీద జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రైస్తవులకు మద్దతుగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ధర్నాను బుధవారం నిర్వహించారు. ఈ ధర్నాకు అనేక రాష్ట్రాల నుంచి క్రిస్టియన్ పాస్టర్లు, నాయకులు ,దళిత క్రైస్తవులు ,పాల్గొని ఈ సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా ప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను క్రైస్తవుల ఆస్తులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. క్రైస్తవులకు రక్షణ కొరకు ప్రత్యేకమైన చట్టాలు తేవాలని భారత ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. క్రైస్తవులు గ్రామాలకు వెళ్తుంటే వారిని గ్రామస్తులు అడ్డుకుంటున్నారని వారి స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. క్రైస్తవుల యేసు క్రీస్తు విగ్రహాలను సిలువలను ధ్వంసం చేస్తూ క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు కొంతమంది దుండగులు అన్నారు. మనము స్వతంత్ర భారతదేశంలో ఏ మతనైనా స్వీకరించవచ్చని క్రైస్తవం అంటే మతం కాదు పరలోకానికి శాంతి మార్గమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు కృషి చేయాలి

**మాదక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట**
**క్రికెట్ బెట్టింగ్, మట్కా గ్యాంబ్లింగ్ లకు చెక్ పెట్టాలి**
**మిస్సింగ్ కేసులపై దృష్టి సాధించాలి**
**వినాయక చవితి ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి**
**నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయాలని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు, బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు సీరియస్‌గా పనిచేస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఉండదని తెలిపారు, వినాయక చవితి పండుగ నేపథ్యంలో గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళలు, బాలికలపై నేరాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న క్రైమ్ ఎగైనెస్ట్ వుమన్ కేసులను త్వరితగతన పరిష్కరించాలన్నారు. 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని, కళాశాలలు, పాఠశాలల వద్ద శక్తి టీముల ద్వారా ఈవ్ టీజింగ్ జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని, డ్రోన్ కెమెరా ద్వారా నిఘా ఉంచాలని ఈవ్ టీజింగ్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా జిల్లాలో ఎక్కడా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా కేసుల్లో ముద్దాయిలను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలను చైతన్య పరుస్తూ విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' కార్యక్రమం లో భాగంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో పొగాకు ఉత్పత్తులు, గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాలపై సమీప దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు ముమ్మరం చేయాలన్నారు, గంజాయి సేవించే అవకాశం ఉన్న శివారు ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా పెంచల చర్యలు తీసుకోవాలని తెలిపారు, ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల గోడౌన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. బైకులపై ఓవర్ స్పీడ్, సైలెన్సర్ మార్చి తిరిగే వారు, ప్రమాదకర స్టంట్స్ చేసే ఆకతాయిలకు చట్టపరమైన చర్యలు తీసుకుని, కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్స్ నిర్వహించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న పలు కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీ కేసుల్లో విచారణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాబాలు, హోటళ్లు, లాడ్జిలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలూ, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి గస్తీ ని పెంచాలని ఆదేశించారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలని, మరోమారు నేరాలకు పాల్పడకుండా చూడాలని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు,

# కార్పొరేషన్ సూపరింటెండెంట్ అన్నదానం శ్రీనివాసులు ఆకస్మిక మృతి



**కడప, మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న అన్నదానం శ్రీనివాసులు మంగళవారం రిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరపాలక కమీషనర్ మనోజ్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది దేవుని కడపలోని మృతిని స్వగృహానికి వచ్చి పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నగరపాలక సంస్థలు బిల్ కలెక్టర్‌గా చేరి పదోన్నతి పొందుతూ ప్రస్తుతం సూపరిండెండెంట్ క్యాడర్‌లో పనిచేస్తూ ఉన్నా రు. విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తూ పలువురు అధికారుల మన్ననలు పొందారు. కొంతకాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ ఉన్నారు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణించడంతో అకస్మాత్తుగా మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరై విలపించారు. దేవుని కడపలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా వరసిద్ధి వినాయక 20వ వార్షికోత్సవ వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు లోని కేసీ కెనాల్ గట్టున వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చైతన్య శర్మ, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5 గంటలకు శ్రీ మహాగణపతి, లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా స్వాములకు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు హోమాలు నిర్వహించారు. 11 గంటలకు మహా పూర్ణహుతి, మంగళహారతి, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం 5 గంటల నుంచి శ్రీ మహాగణపతి గ్రామో ఉత్సవంలో, మహిళలచే కోలాటం, మంగళ వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండలంలోని భక్తులందరూ హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూ రం చెల్లించారు. చుట్టుపక్కల గ్రామా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీపీపీలో నాలుగు యునిట్లలలో ఉత్పత్తి నిలుపుదల



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు నందు విద్యుత్ ఉత్పత్తిని పూర్తిస్థాయిలో తగ్గించారు. ఆర్టిపీపీ లోని 2,3,4,5 యూనిట్లలలో విద్యుత్ ఉత్పత్తిని నిలుపుదల చేశారు. డిమాండ్ లేకపోవ డంతో నాలుగు యూనిట్లు ఉత్పత్తిని తగ్గించామని అధికారులు చెబుతున్నారు. అలాగే 1, 6 యూనిట్లు ఉత్పత్తి రన్నింగ్ లో ఉన్నాయి .డిమాండ్ లేక పోవటం వలన విద్యుత్ ఉత్పత్తిని ఏపీ జెన్కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్టిపిపి లో తగ్గించామని అర్టిపిపి సీఈ వాసుదేవరావు తెలియజేశారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా పడటంతో జల ఉత్పత్తి విద్యుత్ ఉత్పత్తి వస్తుం డడం వలన థర్మల్ పవర్ విద్యుత్ ఉత్పత్తిని డిమాండ్ తగ్గించామని తగ్గించి నట్లు తెలుస్తోంది.

# విద్యుత్ కార్మికులు ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలి

## స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి

పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క విద్యుత్తు కార్మికుడు కూడా ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవడం వల్ల కుటుంబాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో ఉన్న విద్యుత్తు కళా వేదిక వద్ద స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైసూరా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణములు కూడా ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగులకు వారి నెలసరి ఆదాయం 30 రేట్లు ఇవ్వబడునని కనీస లోను మొత్తం లక్ష రూపాయలు నుండి 35 లక్షల వరకు ఇవ్వబడునని అతి తక్కువ రేట్లకే లోన్ కూడా ఇవ్వడం జరుగుతుందని , అలాగే పెన్షన్ రుణములు కూడా నెలసరి పెన్షన్కు 18 రెట్లు ఇస్తూ అధికంగా 20 లక్షల వరకు రుణం కూడా మంజూరు చేస్తామని పెన్షనర్లు 76 సంవత్సరాల వరకు రుణములు మంజూరు చేయబడుననీ అలాగే ప్రధానమంత్రి ముద్ర లోన్లు 10 లక్షల వరకు కోలేటరలు మరియు సెక్యూరిటీ లేకుండానే ప్రధానమంత్రి విశ్వకర్మ లోన్లు ప్రధానమంత్రి స్వానిధి , పారిశ్రామిక, చిన్న మధ్యతరహా పరిశ్రమకు లోన్లు అలాగే గృహ రుణములు కనీసం అతి తక్కువ వడ్డీ రేటు 7.50 పర్సెంటు నుండి మహిళలకు 0.05 పర్సెంట్ కలదని వ్యక్తిగత పర్సనల్ అవసరాల కొరకు మీరేంటంటే టాప్ అప్ లోన్లు 5 కోట్ల వరకు మరియు మార్ట్ గేజు లోన్ ఇస్తామని ఇంకొక 20,000 వరకు పిల్లల భవిష్యత్తు కొరకు 0 నుంచి 15 సంవత్సరాల పిల్లలకి చిల్డ్రన్ సేవింగ్ పథకాలు మరియు పెన్షన్ లేని ఉద్యోగస్తులకు మరియు ఉద్యోగం లేని వారికి కూడా పథకాలు కలవని అతి తక్కువ ధరలకే కుటుంబాలకు అతి తక్కువ ప్రీమియంలో కుటుంబ మొత్తానికి ఆరోగ్య మరియు బీమ పథకాలు కూడా వర్తిస్తాయనీ కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవడం వల్ల మీ కుటుంబానికి కూడా భద్రత మరియు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి , నియోజకవర్గ ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

## నిత్యం పూజలు అందుకునే విధంగా తీర్చిదిద్దుతాం

## కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటరెడ్డి




పులివెందుల,మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పులివెందుల టు కదిరి రోడ్డుమార్గాన రాత్రికి రాత్రి భగవంతుని సంకల్పంతో నూతనంగా వెలిసిన శ్రీ కొండ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి స్వామికి ప్రతినిత్యం ధూప దీప నైవేద్యాలు సమర్పించే విధంగా కృషి చేస్తానని, కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కొండ అభయాంజనేయ స్వామిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వా మికి ప్రీతికరమైన శ్రావణమాసం మంగళవారం ఇక్కడకొండ అభయాంజనేయ స్వామి దర్శనం ఇవ్వడం శుభపరిణామం అన్నారు. ఇక్కడ శ్రీకొండా అభయాంజనేయ స్వామి వేలవడం వలన చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ప్రజలు, భక్తుల కోరిక మేరకు ఇక్కడ ఆలయ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు బీరం విద్యాసంస్థల అధినేత సుబ్బారెడ్డి, రాష్ట్ర సంస్కృతి కార్యక్రమాల కన్వీనర్ భాను ప్రకాష్, బిజెపి జిల్లా ప్రధాన గాలి హరిప్రసాద్, పులివెందుల హిందూ జేఏసీ కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి ,బిజెపి నాయకులు నవీన్ కుమార్, వాజ్పేయి బిజెపి నాయకులు హిందూ సంఘాల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పి.రవీంద్రనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైసీపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పుష్పగిరి రోడ్డులోని పునీత్ లారెన్స్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం వైసీపీ మండల యువజన విభాగ అధ్యక్షుడు పి.నిత్యపూజయ్య ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని పేరుపేరునా ఆప్యాయతగా పలకరిస్తున్న తమ అబిమాన నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, యువనాయకులు నిత్య పూజయ్య,ముదిరెడ్డి రవీంద్రా రెడ్డి,దుంప నాగిరెడ్డి, తుంగ చంద్రా యాదవ్, అర్.కొండారెడ్డి, కార్తీక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సత్యరాజు, తుమ్మలూరు రవీంద్రా రెడ్డి,టి.ఎన్ చంద్రారెడ్డి,పవన్ కుమార్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,దేవగుడి భాస్కర్ రెడ్డి, మహేష్, కృష్ణ, మైనారిటీ నాయకులు హస్రత్, వారిష్ తదితరులు పాల్గొన్నారు.

# టూ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్బారావు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప టు టౌన్ సిఐగా జి.సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు, కడప విఆర్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు, ఇప్పటి వరకు సిఐగా పని చేసిన నాగార్జునను రాజంపేటకు బదిలీ చేశారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐను ఎస్సై కానిస్టేబులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించారు, అనంతరం సిఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉంచుతామని తెలిపారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

## కుందూ నదిని పరిశీలించిన ఆర్డిఓ డిఎస్పి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ ప్రొద్దుటూరు డిఎస్పి భావన సంబంధిత అధికారులకు సూచించారు బుధవారం సాయంత్రం పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందూనదిపై నిర్మించిన కొత్త వంతెనను పరిశీలించారు సంబంధిత రెవెన్యూ పోలీస్ విద్యుత్ శాఖ అధికారులతో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఆర్డిఓ డిఎస్పి చర్చించారు నిమజ్జనం రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంతెన వద్ద విద్యుత్ సౌకర్యం భారికేడ్లు తదితర ఏర్పాట్లపై సమీక్షించారు. వెల్లాల వద్ద ఎన్ని గణేష్ విగ్రహాలు నిమజ్జనాలు జరుగుతాయి ఏ ప్రాంతాల నుంచి ఇక్కడికి విగ్రహాలను తరలించే వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజుపాళెం పెద్దమడియం ప్రొద్దుటూరు మండలాలతోపాటు నంద్యాల జిల్లాలోని చాగలమర్రి మండలం నుంచి గణేష్ విగ్రహాలు ఇక్కడ నిమజ్జనం కోసం వస్తారని సంబంధిత అధికారులు తెలిపారు. సుమారుగా 200 పైగా గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తారని అంచనాను ఆర్డిఓ డిఎస్పీకి వివరించారు. జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల పుణ్యక్షేత్రం కావడంతో చాలా గ్రామాలనుంచి గణేష్ నిమజ్జనం ఇక్కడే చేస్తారని తెలిపారు. రాత్రి వరకు గణేష్ నిమజ్జనాలు జరిగే అవకాశం ఉండడంతో అందుకు తగు ఏర్పాట్లపై ఇప్పటి నుంచే ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆర్డిఓ డిఎస్పీ సూచించారు కుందూ నది వద్ద నిమజ్జనం జరిగే సమయంలో ప్రజలకు ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అందుబాటులో అగ్నిమాపక సిబ్బంది గజఈతగాల్లను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామా లనుంచి గణేష్ విగ్రహాల వాహనాల తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందస్తుగా ఉత్సవ కమిటీకి తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో రాజుపాళెం ఇన్‌చార్జి తహశీల్దార్ గంగయ్య ఎస్ఐ వెంకటరమణ ప్రొద్దుటూరు రూలర్ ఎస్ఐ అరుణ్ రెడ్డి మండల విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామరెవిన్యూ అధికారులు అశోక్‌కుమార్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన దివ్యాంగుల ఫించన్ తొలగించడం ఏమిటి

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నిజమైన దివ్యాంగులకు కూడా ఫించన్ తొలగించడం ఏమిటని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ గతంలో ఆంధ్ర ప్రదేశ్ పాలకులు ఎంతో మందిని దివ్యాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికేట్లు అందించగా, నాటి నుండి ఫించన్ లు పొందుతూ వస్తున్న వారిని, ప్రస్తుతం దివ్యాంగులకు 6000, మంచానికి పరిమితమైన వారికి 15,000, 50 సంవత్సరాలకే ఫించన్ అందిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం 14 నెలల్లో దాదాపు 4,19,000 మందికి సామాజిక ఫించన్లు తొలగించారని విమర్శించారు. అదేవిధంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1123 ఫించన్లు, కడప జిల్లాలో 9408 ఫించన్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో జగన్ పేదలకు పథకాలు ఇచ్చే మార్గాలు అన్వేషణ చేస్తే, చంద్రబాబు ప్రస్తుతం పేదలకు పథకాలు ఎగ్గొట్టే మార్గాలు అన్వేషిస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం ప్రతిపక్షాలపై కక్ష్య సాధింపు చర్యలు, స్వలాభం కోసమే ఈ ప్రభుత్వం పాలన సాగుతోందని విమర్శించారు. ఫించన్ దారులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు మనుగడ సాధించవన్నారు. వీరికి రానున్న 1వ తేదీన ఫించన్ ఇవ్వని పక్షంలో ప్రొద్దుటూరు లో నిరాహార దీక్ష చేస్తానని వివరించారు.

# నిరాశ్రయుల ప్రయోజనం కోసమే దుప్పట్ల పంపిణీ



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: నిరాశ్రయులు, యాజకుల ప్రయోజనం కోసమే దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించామని ప్రొద్దుటూరు పట్టణ చిరంజీవి అధ్యక్షుడు రామారావు తెలిపారు. పద్మభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్థానిక శివాలయం సెంటర్, మైదుకూరు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులు, యాచకులు రోడ్డు మీద చలిలో నిద్రిస్తూ చాలా ఇబ్బంది పడుతున్నారని, అది గమనించి దుప్పట్లు పంపిణీ చేయాలని నిర్ణయించుకుని పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని వివరించారు.

# రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

## - చిత్రపటానికి ఘన నివాళులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భారతరత్న, మాజీప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడని ఏపి కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి కొనియాడారు. బుధవారం ఆయన 81వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లు ప్రధానిగా, ఆరేళ్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా రాజీవ్ గాంధీ వివిధ సేవలు అందించారన్నారు. ఓటు వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించి, యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనదేనన్నారు. స్థానిక ప్రభుత్వాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత కోసం కృషి చేశారన్నారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారన్నారు. ఎలక్ట్రానిక్, సమాచార విప్లవాన్ని శ్రీకారం చుట్టారని, ఆయన జీవితం ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకమని తులసిరెడ్డి విశ్లేషించారు. కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న, రాయలసీమ సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి బుధవారం ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ కు హాజరయ్యారు. ఈనెల 12 తేదీనఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అరెస్టుకు సంబంధించి ఎర్రగుంట్లలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీ , రోడ్డుపై బైఠాయింపు నిర్వహించారు. అందుకు సంబంధించి ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి తో పాటు మరికొంత మంది పైన కేసు నమోదు చేసిన విషయము తెలిసిందే. ఈ కేసు కు సంబంధించి బుధవారం వాయిదా నిమిత్తం ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్కు హాజరయ్యారు. కానీ ఆ సమయంలో ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్లో సీఐ విశ్వనాథ్ రెడ్డి అందుబాటులో లేరు. దీంతో ఎస్ఐ నాగ మురళి వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఈ నెల 25వ తేదీకి మరో వాయిదా వేస్తూ ఎర్రగుంట్ల పోలీసులు నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తనిశెట్టి బాలయ్య ఉప మండల అధ్యక్షులు మల్లు వెంకట మోహన్ రెడ్డి పార్టీ నాయకులు గంగా కృష్ణారెడ్డి సాంబశివారెడ్డి, నారపురెడ్డి , మాడిశెట్టి శివ, ఓబుల్ రెడ్డి దాసరి సూర్యనారాయణ రెడ్డి సతీష్ రెడ్డి నాతో పాటు ఇతరులు హాజరైనా అయినారు.

# రెండవ రోజు కొనసాగుతున్న భాగవత సప్తహం ప్రవచనం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులి వెందుల పట్టణంలోని శ్రీనివాస సమీ పంలో ఉన్న గీతా మందిరంలో బుధవారం 2వ రోజుప్రవచనం భాగ వత సప్తాహంప్రవచనం పద్ధతిలో 7 ప్రధాన ఘట్టంలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు సాయింత్రం 5 గం నుంచి 6 .30 వరకు సాగను న్నది బుధవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి రాఘవరెడ్డి వృత్తాంతం పై వ్యాఖ్యానం చేసారు.ఈ కార్యక్రమం ఈ నెల 25 సోమవారం వరకు కొన సాగనున్నదని శ్రీమద్ భగవత్ గీతా ధర్మ ప్రచార సమితి వారు తెలిపారు. ఈ అవకాశాన్ని భాగవతపండితులు తదితరులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# దోమలను నియంత్రించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తాం

## సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి.. - ప్రపంచ దోమల దినోత్సవము సందర్భంగా అవగాహన సదస్సు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** దోమలను నియంత్రించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యముగా జీవిస్తా మని సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి తెలిపారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమలను నియంత్రించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యమనే నినాదముతో సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా పట్టణంలోని బుధవారం, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో,మరియు డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ గురుకులంలో ప్రపంచ దోమల దినోత్సవం లో భాగంగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ,నిర్వహించి, విద్యార్థిని విద్యార్థులచే ,ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్,సర్,రోనాల్డ్ రాస్ అను వైద్య శాస్త్రవేత్త, మలేరియా పారాసైట్ జీవిత చక్రాన్ని పరిశోధన చేసి 1897 సంవత్సరం దోమ యొక్క జీర్ణాశయ ఇతర ప్రేగులలో మలేరియా పరాన్న జీవిని కనుగొని, మలేరియ దోమ ద్వారా, ఆరోగ్య వంతులయిన మానవులకు వ్యాప్తి చెందుతుందని రుజువు చేయడం జరిగింది. 1902 లో వైద్యశాస్త్రంలో నోబుల్ బహుమతి పొందడం జరిగిందన్నారు. భారతీయ వైద్య రంగంలో 25 సంవత్సరాలుగా పని పూర్తి చేసిన వ్యక్తి అన్నారు. దోమలను వృద్ధి చెందే ప్రదేశాలను పూర్తిగా తొలగించాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' పాటించాలన్నారు. మలేరియా, ఫైలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా , మెదడు వాపు వ్యాధి, వంటి వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి దోమలు లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రజల అందరి భాగ స్వామ్యం తోనే, దోమలను అదుపు చేయగలమని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో తొలత విద్యార్థుల చేత దోమలు లేని సమాజాన్ని నిర్మిద్దాం, దోమలను అంతముందిస్తాం,' ఫ్రైడే డ్రై డే' లను పాటిస్తాం అనే నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శరత్ చంద్ర, హెడ్మాస్టర్ గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ భానుమతి, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు జనార్ధన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయ,ఉపాధ్యాయనీలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు,పాల్గొనడం జరిగింది,.

# మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి(బిటెక్‌రవి) మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పులివెందుల నియోజ కవర్గంలో ఉన్న సమస్యలను మంత్రికి వివరిస్తూ పలు విషయాలను వారితో ముచ్చటించడం జరిగింది అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి పులివెందుల నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్థాను అని మంత్రి బీటెక్ రవికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ అమలు పేదల జీవితాల్లో వెలుగులు

## టిడిపి నాయకుడు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని టిడిపి నాయకులు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇతరత్రా హామీలను కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం.. ద్వారా పేద, మధ్య తరగతి మహిళలకు ఆర్థిక భారాన్ని తగ్గించేలా సిఎం చంద్రబాబు ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాభివృద్ధి టిడిపి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వారు అన్నారు.

# వినాయక చవితి పండగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

## బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బద్వేల్ పట్టణ ప్రజలకు, సవినయంగా తెలియజేయడం ఏమనగా బద్వేల్ పోలీస్ స్టేషన్ అర్బన్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన లింగప్ప సిఐ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా పండగ నిర్వహించే నిర్వాహకులకు తెలియజేయడమేమనగా పండగను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పూజల నిర్వహించుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులకు గురికాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పండుగ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించిసుఖ సంతోషాలతో ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని అన్నారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు వినాయక విగ్రహ ప్రతిష్ట సందర్భముగా పోలీసుల ద్వారా అవసరమైనటువంటి ముందస్తు అనుమతులు పొంది విగ్రహాలు ఏర్పాటు చేసి పరిసర ప్రాంతాలకు సంబంధించిన వివరాలను సమాచారాన్ని పోలీస్ స్టేషన్లో తెలియపరచలన్నారు అదేవిధంగా స్వామి వారి నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో కానీ విగ్రహాన్ని ఊరేగింపు చేసే సమయంలో గానీ నిమజ్జనం సమయంలో గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసే నిమిత్తము అన్ని రకాల అనుమతులు తప్పక తీసుకోవాలని ఆయన తెలిపారు.

# కుర్చీ వివాదంపై సభా హక్కుల కమిటీకి ఎమ్మెల్యే ఫిర్యాదు!

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** ప్రోటోకాల్ ఉలంఘనలపై సభా హక్కుల కమిటీకి కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. గతంలో జిల్లాలో జరిగిన రెండు ఘటనల ఉల్లంఘనలపైన ఇప్పటికే మాధవి రెడ్డి ఫిర్యాదు చేశారు. తాజాగా స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనపట్ల నిర్లక్ష్యంగా, అవమానకరంగా అధికారులు ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. బాధ్యులపై స్పీకర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు జరుగుతున్న ప్రోటోకాల్ ఉల్లంఘనల పై సభాపతి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# ఫ్లయాస్ బూడిద అధిక లోడును నియంత్రించి ప్రజల ప్రాణాలు కాపాడండి

### కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందించిన యూనియన్ నాయకులు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆర్ టి పి పి నుంచి వెలువడుతున్న ఫ్లైయాష్ బూడిద ను ఇష్టారాజ్యంగా అధిక లోడు లతో తీసుకు వెళ్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని అధిక కోడును పూర్తిగా నియంత్రించాలని కోరుతూ బుధవారం ఆర్టీపీపి ఆంధ్రప్రదేశ్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ యూనియన్ నాయకులు కలమల్ల ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీపీపీ నుండి అధిక లోడు తో , మితిమీరిన వేగముతో వెళ్లే యాష్ రవాణా ట్యాంకర్లు , టిప్పర్లు ట్రాక్టర్లు ను నియంత్రించి ప్రమాదాల నుండి ఉద్యోగులను,కార్మికులను, విద్యార్థులను పరిసర చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కాపాడాలని కోరారు. ఇటీవల వారం కిందట ఫ్లైయాష్ బూడిద టిప్పర్ ఢీకొని ఇద్దరు మహిళలు మృతి చెందిన విషయము తెలిసిందన్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీపిపి నుంచి యాష్ బూడిద అధిక లోడు పోకుండా పూర్తిగా నియంత్రించాలని వారు కోరారు . అలాగే ఇస్తారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ రోడ్ల మీదనే పార్కింగ్ చేస్తున్న



బూడిద రవాణా వాహనాలపై అలాగే యాష్ ను ఇష్టానుసారం రోడ్ల పై వేసుకొంటూ వెళ్లే వాహనాల పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు యూనియన్ నాయకులు సుబ్బిరెడ్డి తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# గణపయ్య పండగకు సిద్ధమయ్యు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సమీపిం చడంతో కడప నగరం లో అనేక మంది కళాకారులు గణనాథుడి విగ్రహాల తయారీని వేగవంతం చేశారు, ఈ నెల 27వ తేదీ పండుగను పురస్కరించుకొని మండపాలలో విగ్రహాలు ఏర్పాటు చేసి గణపతి నవరాత్రులు నిర్వహించేందుకు కమిటీలు సన్నద్ధం అవుతున్నాయి, కడప నగర శివారులలో ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన వందల మంది కళాకారులు తాత్కాలికంగా షెడ్లు నిర్మించుకొని అడుగు నుంచి మొదలుకొని 13 అడుగుల మేర గణపతి విగ్రహాలను ఆకట్టుకునేలా రంగు రంగుల డిజైన్లలో తయారు చేస్తున్నారు, వీరు ప్రతి సంవత్సరం చేసే విధంగా కాకుండా సరికొత్త అంగులతో డిజైన్లతో వినాయకుని ప్రతిమలను తయారు చేస్తున్నారు, నగరంలో ఇప్పటికే కొందరు యువకులు కమిటీ సభ్యులు మండపాలను సిద్ధం చేసుకుంటూ విగ్రహాలను పరిశీలిస్తున్నారు, దీంతో కళాకారులు త్వరగా గణనాథులను సిద్ధం చేసి అమ్మకాలకు తయారయ్యారు, గణనాథుని విగ్రహాల కోసం చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు చెందిన అనేక మంది యువకులు నగరానికి పయనమయ్యారు, దీంతో కడప నగరంలో అనేక రకాల వ్యాపారాలు జోరందుకున్నాయి, ఇక్కడ అక్కడ కాకుండా ప్రతి చోట గణనాథుని నవరాత్రులు చేసేందుకు యువకులు ఉత్సాహంగా సిద్ధమయ్యారు, నగరంలో ఇప్పటికే అనేక వీధుల్లో గణనాథుని సందడి ప్రారంభమైంది,

# పీ హెచ్ సిలో ప్రపంచ దోమల దినోత్సవం కార్యక్రమము



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలస పాడు పీ హెచ్ సి లో డాక్టర్ శైలజ మాట్లాడుతూ సర్ రోనాల్డ్ రాస్ బ్రిటిష్ వైద్యుడు అని ఆయన మలేరియా పారసైట్ జీవిత చక్రానికి చెందినపరిసోధనకు గాను1902 లో వైద్య శాస్త్రం లో నోబెల్ బహుమతి ప్రధానం చేశారని 1897 లో దోమ యొక్క జీర్ణ ప్రేగులో మలేరియా పరాన్నజీవి ను కను గొన్నారని మలేరియా దోమ ద్వారా వ్యాపిస్తుందని ఆయన కనుగొన్నారని అందుకు గుర్తుగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ప్రతిజ్ఞ చేయటం జరిగిందని . వారు తెలిపారు డాక్టర్ సాయి తేజ మాట్లాడుతూ పరిసరాలు సుబ్రంగా ఉంచుకుంటే ఎటు వంటి వ్యాధులు రావని తెలిపారు దీనికి గుర్తుగా బుధవారం “ ప్రపంచ దోమల దినోత్సవం” జరుపు కోవటం జరిగిందని వారన్నారు కలస పాడు పీ హెచ్ సి వైద్యులు డాక్టర్ శైలజ, డాక్టర్ సాయి తేజ తెలిపారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఒ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామ తీర్థం,ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఎం ఎల్ హెచ్ పి , ఏఎన్ఎం లు ఆశలు సిబ్బంది పాల్గొన్నారు

# దోమల దినోత్సవంపై అవగాహన ర్యాలీ

### - తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా. సుభాషిణి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అనాఫిలిస్ అనే ఆడదోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ గుర్తించిన రోజును ప్రపంచం దోమల దినోత్సవంగా పాటిస్తారని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.సుభాషిణి అన్నారు. బుధవారం దోమల నివారణ, దోమల దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దోమల కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధిలు వస్తాయన్నారు. వీటి నివారణకు పరిసరాల పరిశుభ్రత, దోమతెర, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలన్నారు. ఫ్రైడే-డ్రైడే తప్పనిసరిగా పాటించాలని, పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు నిహారిక, శాంతి, సిహెచ్ఓ వెంకటరత్నం, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ఫకృద్దీన్, అంకయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మాంసం వ్యర్థాలను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలి

### రాజరాజేశ్వర్ రెడ్డి ఎస్సై చిన్న చౌక్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే మాంసపు దుకాణా దారు లు మాంసపు వ్యర్థాలను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పారాబోయకుండా నగరపాలక సంస్థ కు చెందిన స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజరాజేశ్వర్ రెడ్డి సూచించారు, ఈ సందర్భంగా ఆయన సూర్య దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ దుకాణదారులు మాంసపు వ్యర్థాలను రోడ్ల పక్కన, ఖాళీ స్థలాలలో, వేస్తే కుక్కలు తీసుకెళ్లి వినాయక మండపాల వద్ద వేసే అవకాశం ఉంటుందని దీనివల్ల ఇతర సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉంటుందన్నారు, దుకాణదారులు తప్పకుండా ఈ సూచనలను పక్కాగా పాటించాలన్నారు, రోజు వ్యర్థాలను నిలవ చేసుకొని స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ఇస్తాను సారంగా పారబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాలలో ప్రతి సంవత్సరం ఆగస్టు నెల 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం జరుగుతుందని పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి.కావ్య మాధురి తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి ఇతి వృత్తం “మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం”అనే నినాదంతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని,అనాఫిలస్ ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన రోజును వరల్డ్ మస్కిటో డేగా పాటించడం జరుగుతుందన్నారు. నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎన్.ఒబాయపల్లె గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకై ఉమ్మడి భాగస్వామ్యంతో ఉద్యమించాలని , వారం పైబడిన నీటి నిల్వలను తొలగించి దోమల పెరుగుదలను నివారించాలన్నారు, నివాస గృహాలలో రాత్రులలో దోమ తెరలు ,దోమల మందు పిచికారి చేయించాలని , తద్వారా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా,( బోదకాలు) ఫైలేరియా మెదడు వాపు వ్యాధి (జె ఇ) లాంటి వ్యాధులను నివారించవచ్చని ఆమె తెలియజేశారు. దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలను దోమ తెరలతో కప్పి వేయాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలియచేశారు. ఆహారం, తాగు నీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని



ఆహారం వేడిగాను, అలాగే కాచి చల్లార్చిన నీటినే తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరము లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉన్న ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ప్రతి శుక్రవారం” ఫ్రైడే డ్రైడే “ జరపాలని రాఘవయ్య తెలిపారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ ప్రసాద్, భవాని , యం ఎల్ హెచ్ పి కీర్తి, ఏఎన్ యంలు శోభారాణి,ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్తలు పోతులూరమ్మ ,సావిత్రీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బి.కొత్తపల్లిలో పొలంపిలుస్తోంది కార్యక్రమం




**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి నాగార్చన ఆధ్వర్యంలో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ రైతులకు సూచిస్తూ యూరియాని రైతులు పొలాల్లో ఒక్కసారిగా కాకుండా మూడు దఫాలుగా చల్లాలనీ వాటికి తోడు ఎలాంటి కాంప్లెక్స్ ఎరువులను పైరుపై చల్లరాదనీ జింక్ లోప నివారణకు ఇరవై కిలోల జింక్ ని చల్లడం ద్వారా జింక్ లోపాన్ని నివారించవచ్చని తెలియచేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగార్చన సేంద్రీయ వ్యవసాయం కి సంబంధించి ఘనజీవామృతం , ద్రవజీ వామృతం వంటివి వాడటం ద్వారా ఆరోగ్యకరమైన వ్యవసాయం తో పాటు ఖర్చులు తగ్గించు కోవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ మండల వ్యవసాయ అధికారిణి నాగార్చన మరియు విఏఏ సునీల్ కుమార్ మరియు పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రపంచ దోమల దినోత్సవం

## సబ్ యూనిట్ అధికారి:సిద్దయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకుంటారు. 1897లో బ్రిటిష్ వైద్య శాస్త్రవేత్త సర్ రోనాల్డ్ రాస్ దోమల ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి జరుగుతుందని శాస్త్రీయంగా నిర్ధారించిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకునే రోజు ఇది.ఈ సందర్భంగా పులివెందుల అర్బన్ బాకరాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్: శాంతి కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో బాలికలకు దోమల కాటు వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, ఫైలేరియాసిస్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు.దోమల నివారణకు సిద్దయ్య సూచించిన ముఖ్యమైన జాగ్రత్తలు: ప్రతి శుక్రవారం “ఫ్రైడే డ్రై డే” కార్యక్రమంలో భాగంగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలను శుభ్రం చేయాలి. నీటి ట్యాంకులు, కూలర్లు, పూల కుండలు, చెత్త కుండలు క్రమం తప్పకుండా శుభ్రపరచాలి. గృహం, వీధి, కాలువలలో నీరు నిల్వ కాకుండా చూడాలి. రాత్రి సమయంలో దోమతెరాలు ఉపయోగించాలి. కిటికీలు, తలుపులకు జాలీలు అమర్చాలి. ప్రతి కుటుంబం పరిశుభ్రత పాటిస్తే దోమల వ్యాధులను నివారించవచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూడటం అత్యవసరం అని చెప్పారు.ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించి, దోమల పెరుగుదలను అరికట్టే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, శేషగిరి నాయక్, లక్ష్మిదేవి, ప్రేమలత ఆశా కార్యకర్త సావిత్రి స్టాఫ్ నర్స్ సుస్మా పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీ వాంపల్లి చెరువు గ్రామంలోని విద్యుత్ సమస్యల వల్ల గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లగా ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ అధికారులు తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.విద్యుత్ సమస్యలు వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరించిన అధికారులు.తమ గ్రామంలోని విధ్యుత్ సమస్యను పరిశీలించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, పుటాల శివాయాదవ్, నాగిపోగు సుధాకర్, కోడూరు రాజు, కోడూరు సుధాకర్, తధితరులు పాల్గొనడం జరిగింది.

## చెరువుకు జలకళ.. వృధాగా వెళ్తున్న నీరు

### కారణం అధికారులేనంటూ రైతుల ఆవేదన



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం, పాత సంగటి పల్లె పంచాయతీ లోని కోనాయపల్లె గ్రామంలోని చెరువు తూము నుంచి నీరు వృధాగా పోతున్నా, నీటిపారుదల శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో భవిష్యత్తులో నీటి గండం తప్పదని ఆయకట్టు రైతులు గగ్గోలు పెడుతున్నారు సమృద్ధిగా వర్షాలు కురియడంతో చెరువుకు జలకళ ఉట్టిపడుతోంది. చెరువు నిండడంతో ఆయకట్టు రైతులకు పంటలు పండడమే కాకుండా పరిసర ప్రాంత బావుల్లో భూగర్భ జలాలకు సైతం లోటు ఉండదు. కానీ అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు ఇటీవల కాలంలో చెరువుకు సంబంధించిన మరమ్మతులు సక్రమంగా చేయకపోగా చెరువును ఆనుకొని ఉన్న రోడ్డు అరకొరగా నిర్మించడం వల్ల చెరువులోని నీరు వృధాగా వంక లో కలుస్తుంది కోనాయపల్లె చెరువు నీటిని సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో అందించ గలిగితే మండలంలోని సుమారు 200 నుంచి 300 ఎకరాలకు సాగునీటిని అందివ్వటానికి వీలవుతుంది... అధికారులు దీనిపై దృష్టి సారించి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

## విద్యార్థుల కోసం శ్రీ చైతన్య స్కూల్లోఆధార్ కార్డు స్పెషల్ క్యాంప్



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ కార్డు శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ క్యాంప్ ఆగస్ట్ 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగు తుంది.ఈ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి రమాదేవి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆధార్ కార్డు లేకపోవడం వల్ల విద్యా ప్రయోజనాల విషయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తొలగిపోతాయని తెలియజేశారు.ఈ ఆధార్ క్యాంపు ద్వారా విద్యార్థులకు ఆధార్ నమోదు, అప్డేట్ వంటి సేవలు సమర్ధవంతంగా అందించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఇది మండలంలోని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఆధార్ కోసం అవసరమైన పత్రాలు విద్యార్థి జన్మ సర్టిఫికేట్‌తల్లిదండ్రుల ఆధార్ కార్డుల ప్రతులు తీసుకొని వెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణ గారు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ అన్నం రాజ్ ప్రతాప్ గారు, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీ సుదర్శన్ గారు పాల్గొన్నారు. వారు విద్యార్థుల వివరాలను సేకరించి ఆధార్ నమోదు ప్రక్రియను సులభంగా నిర్వహిస్తున్నారు.

## వరల్డ్ మస్కిటో డే సందర్భంగా చింతకొమ్మదిన్నెలో అవగాహన ర్యాలీ




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** వరల్డ్ మస్కిటో డే సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మస్కిటో నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.వారు గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి, దోమల నివారణపై నినాదాలు చేశారు. అనంతరం వీధులలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు చిన్న నాటిక (స్కిట్) ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు.శుభ్రత, నిల్వ నీటి తొలగింపు, దోమల వలల వినియోగం, సమాజ స్థాయిలో కలిసి చర్యలు చేపట్టాల్సిన అవసరం వంటి అంశాలపై విద్యార్థులు చైతన్యాన్ని కలిగించారు. ఓ విద్యార్థి దోమ ఆకారంలో దుస్తులు ధరించి చేసిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.వైద్యులు మాట్లాడుతూ “దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రమాదకరమైనవి. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో శుభ్రత పాటించి, నిల్వ నీటిని తొలగించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధులను నివారించవచ్చు” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ సునీత, డాక్టర్ కవిత, సూపర్వైజర్ జనార్దన్,ఎల్.టి. ప్రసాద్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మొక్కలు నాటే కార్యక్రమం ఈ నెల చివరిలోపల పూర్తి చేయాలి

### ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పండ్ల మొక్కలు, పూల మొక్కలను రైతుల పంట పొలాల నాటే కార్యక్రమం ఈనెల చివరిలోపల పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారము స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రతి ఒక్కరూ మీకు ఇచ్చిన లక్ష్యం మేరకు పండ్ల తోటలు,పెంపకం మరియు పూల మొక్కలు, మునగ చెట్లు మంజూరు ఐన వారికి గుంతలు తీయించి, మొక్కలు నాటే కార్యక్రమం ఈ నెల చివరికి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ , ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం పై అవగాహన కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు ఆధ్వర్యంలో జాతీయ శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మేధావి మానవతావాది డాక్టర్ నరేంద్ర దబోల్కర్ ని కొందరు ప్రగతి నిరోధక శక్తులు ఆగస్టు 20, 2013 వ సంవత్సరంలో హతమార్చిన ఆ రోజున జాతీయ శాస్త్రీయ దృక్పథ దినంగా నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు పి.సనాపుల్ల మాట్లాడుతూ మూఢవిశ్వాసాల వ్యాప్తిని అరికట్టాలి,ఈ దేశం మన అందరి దేశం,శాస్త్రీయంగా ఆలోచించి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి పరిష్కారం కనుగొనాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ యువత శాస్త్రీయ దృక్పథం కలిగి, భిన్న సంస్కృతి సాంప్రదాయాల మధ్య పరస్పర సోదర భావం కలిగి జీవించాలని, మౌలిక రంగాలైన వ్యవసాయం,పరిశ్రమలు,కీలక రంగాలు అయిన శక్తి,బొగ్గు, ఆయిల్, గ్యాస్,ఆహారము,నీరు మరియు ఆరోగ్య రంగాలలో సామాన్య ప్రజల ప్రయోజనార్థం పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకుంటూ వ్యూహాత్మకంగా నిర్మించాలని,యువత శాస్త్ర సాంకేతిక పరిశోధన రంగాల వైపు మరలాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. బి.శ్రీని వాసులు, వైస్ ప్రిన్సిపల్ డా.సి బాల నారాయణ, యునాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి,డా.ఎస్.సుగుణ,ప్రవళిక విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముండ్ల శ్రీనివాసులు రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ముండ్ల శ్రీనివాసులు రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయనను మండల కన్వీనర్ కె.విజయ భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు సొసైటీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.అలాగే డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టిన నీలం గోవింద రెడ్డి,మకం వెంకట సుబ్బయ్య (భరత్)లను కూడా శాలువాలతో సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మోహన్ రెడ్డి,వేల్పుల సుబ్రహ్మణ్యం, పిచ్చయ్య,షబ్బీర్ హుస్సేన్,మహిళా నాయకురాలు రామన శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

# హరిత ఫౌండేషన్ సేవలు ఎంతో విలువైనవి

## ఎంఈఓ లు ఎస్.మస్తాన్ వలి,ఓ.నిర్మల




**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విద్యారంగానికి మరియు సమాజ శ్రేయస్సుకు హరిత ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో విలువైనవని కలసపాడు,కాశి నాయన ఎంఈఓ లు ఎస్.మస్తాన్ వలి,ఓ నిర్మల పేర్కొన్నారు. బుధవారం కలసపాడు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు హరిత ఫౌండేషన్ ట్రెజరర్ కె శేష సాయి కుమార్ మరియు కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి ఆధ్వర్యంలో మై వాయిస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కలసపాడు మండలంలోని ప్రభుత్వ హై స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి ప్రథమ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ తెల్లపాడు విద్యార్థిని జైష్ణవికి 5 వేలు, ద్వితీయ స్థానం పొందిన బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మల్లేశ్వరి కి 3వేలు, తృతీయ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ ఇ.రామాపురం విద్యార్థిని కావ్య కు 2వేలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు,పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ మెమెంటోలు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు అందించారు. మండల ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా ఫౌండేషన్ తరపున బాలుర ఉన్నత పాఠశాల టీచర్ పి.కృష్ణవేణి ని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి రమణారెడ్డి,క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల యందు చదువుతున్న పేద బడుగు బలహీన మధ్యతరగతి వర్గాల విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ,వారి ప్రతిభను వెలికి తీసి వారి విద్యాభివృద్ధికి సహకరించడంలోనూ హరిత ఫౌండేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవలు కొనియాడదగినవన్నారు. హరిత ఫౌండేషన్ కేవలం విద్యాభివృద్ధి పరంగానే కాక పర్యావరణాన్ని పెంపొందించే క్రమంలో మొక్కలు నాటడం,ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోసం కృషి చేయడం,విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానం,నైతిక విలువలు,క్రమశిక్షణ పెంపొందించడం తదితర బృహత్తర సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. సమాజం కోసం విద్యార్థులు, ప్రజలలో సామాజిక చైతన్యం పెంపొందించడం కోసం వీరు చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి అయ్యగారి సిద్ధార్థ ఉపాధ్యాయులు రమణ, గఫార్, చెన్నారెడ్డి,కృష్ణవేణి లక్ష్మీదేవి, శ్రీదేవి,పీరయ్య,మాధవి, మణిమాల,ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై ఆరా తీసిన కమిషనర్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి బుధవారం ఉదయం మార్నింగ్ విజిట్లో భాగంగా తిలక్ నగర్ దేవుని కడప, తదితర ప్రాంతాలను పరిశీలించి అక్కడ ప్రజలతో రోజు తీసుకెళ్లే చెత్త సేకరణ పై ఆరాధిశారు, ప్రతిరోజు క్లాప్ ఆటో ఇంటి దగ్గరికి వస్తుందా లేదా అని అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు, అలాగే ప్రతిరోజు కాలువలు రోడ్లను శుభ్రపరుస్తున్నారా లేదా అనే విషయము అక్కడున్న వాళ్ళతో మాట్లాడి తెలుసుకున్నారు, డ్రైనేజ్ వాటర్ కు వర్షపు నీరు తోడవడంతో అపరిశుభ్రంగా నిండి ఉన్న కాలవలను త్వరగా శుభ్రపరచాలని సిబ్బందిని ఆదేశించారు, ప్రధాన రహదారులు ను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, వర్షపు నీరు ఖాళీ స్థలాల్లో నిలవకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు, వీటి వల్ల దోమలు ఎక్కువయ్యి టైఫాయిడ్ మలేరియా లాంటి జ్వరాలు వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి సిబ్బంది ఎప్పటికప్పుడు వాటిపై దృష్టి సాధించి నీరు నిలవకుండా చూడాలని అన్నారు.

# నిజమైన దివ్యాంగులకు అన్యాయం చేసిన కూటమి ప్రభుత్వం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం నిజమైన దివ్యాంగులకు అన్యాయం చేస్తోందని ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సొసైటీ సభ్యులు అప్జల్ కోరారు. బుధవారం ఈ విషయమై ఆయన స్థానిక జిల్లా ఆస్పత్రిలో కొత్త దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ లో జరిగిన తప్పులను సవరించాలని కోరగా జిల్లా ఆస్పత్రి ఛైర్మన్ సరిగ్గా స్పందించడం లేదని, తనకు పూర్తిగా రెండు కాళ్లు స్వచ్ఛపడిన పోలియో వికలత్వపర్సంటేజ్ జరిగిన తప్పులను సవరించ డానికి, అవకాశం లేదని చెప్పారని వివరిం చారు. పుట్టుకతో పోలియో వల్లా రెండు కాలు పనిచేయవని, ఇంతకూ మునుపు పాత మెడికల్ సర్టిఫికేట్ లో 90% ఉన్నదని, తనకు పుట్టుకతో పోలియో వల్ల రెండు కాళ్లు పనిచేయవని, జీవితంలో నా కాలుకు సంబంధించి ఎటువంటి మార్పులు చేర్పులు రావు. మరి ఎలా నా మెడికల్ సర్టిఫికెట్ 64% పర్సంటేజీ తగ్గించారని, అందులో నా ఫోటో బదులుగా అమ్మాయి ఫోటో తప్పుగా నమోదు చేశారని వివరించారు. 2010 సంవత్సరంలో పొద్దుటూరు జనరల్ హాస్పిటల్ నందు నాకు చెకప్ చేసి 90% ఉందని శాశ్వతంగా పరమైన సర్టిఫికేట్ ఇచ్చారని, 2007వ సంవత్సరం నుంచి దాదాపు 17 సంవత్సరాల నుంచి ఫించన్ తీసుకుంటున్నానని తెలిపారు.రీ వెరిఫికేషన్ నందు కొత్త సదరం సర్టిఫికెట్లలో జరిగిన తప్పులు సవరించడానికి దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు.

# కడప డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చెయ్యాలి

## ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి జి. రామమోహన్




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పాత పెన్షన్ అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆగస్టు 25న విజయవాడ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహించనున్నట్లు మైదుకూరు నియోజక వర్గ డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం తెలిపింది.బుధవారం మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం ముందు 2003 డి ఎస్సి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గోశెట్టి రామమోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ ఆలస్యం వల్ల నష్టపోయిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు అలాగే పోలీసులకు ,ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 అమలు చేసి పాత పెన్షన్ వర్తింప చేయాలని ఏఐటియుసి నాయకులు యల్.నాగ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ మైదుకూరు నియోజక వర్గ కార్యదర్శి శ్రీ పోతిరెడ్డి భాస్కర్, సహాయ కార్యదర్శి ఎస్.షావలి , 2003 డి ఎస్సి జిల్లా ఫోరం నాయకులు కె. సుధాకర్, రామిరెడ్డి , వీరయ్య,. ఆనంద రావు,చెన్నయ్య, మూడే సురేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారం అందజేత







**కడప క్రైమ్ ం** చోరీ కేసుల్లో దొంగలను అరెస్టు చేసే క్రమంలో ప్రణాళిక బద్ధంగా చేసిన కృషి అభినందనీయమని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తో పాటు చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజరాజేశ్వర్రెడ్డిని, పోలీసులను అభినందించి వీరికి ప్రశంసా పత్రం అందించారు, బుధవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం అనంతరం జిల్లాలోని డిఎస్పి లకు సీఐలకు ఎస్ఐలకు కానిస్టేబుల్ కు వివిధ కేసుల్లో సాక్షా దారులతో పట్టుకోవడంతో వారి పట్టుదలను గుర్తించి, ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంశ పత్రాలు, రివార్డులు, ఎస్పి చేతుల మీదుగా అందించారు.

# వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలన



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి బుధవారం నగరపాలక అధికారులతో వినాయక చవితి నిమజ్జనం ప్రదేశాలను వివిధ విభాగాలకు చెందిన ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ అధికారులతో కలిసి కృష్ణా సర్కిల్ మీదగా దేవుని కడప చెరువు. అక్కడి నుండి ఇర్కాన్ సర్కిల్ ఫాతిమా కాలేజ్, కృష్ణ కాలవ, బిల్డప్ కృష్ణ కాలవ తదితర నిమజ్జన స్థలాలను పరిశీలించారు నిమజ్జనం జరుగు ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని . ఆదేశించారు, వినాయక నిమజ్జనం రోజు ఎప్పటికప్పుడు వ్యర్ధాలను తొలగించేలా చర్యలు తీసుకో వాలని ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని అధి కారులను ఆదేశించారు. అలాగనే నిమజ్జనం జరుగు ప్రదేశంలో లైటింగ్ ఏర్పాటు చేయాలని. నీటి వసతి కల్పించాలని. బారికేటింగ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు, నిమజ్జనం జరుగు ప్రదే శాలలో ఎంకరోజ్మెంటులను తొలగించాలని అధికారులను ఆదేశించారు,

# సదరం రీ వెరిఫికేషన్‌లో నిజమైన దివ్యాంగులకు అన్యాయం జరగకుండా చూడాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** సదరం రీ వెరిఫికేషన్ లో నిజమైన దివ్యాంగులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లను ఈ సంవత్సరం జనవరి నుండి రీ వెరిఫికేషన్ చేస్తున్న తరుణంలో ఈనెల 10వ తేదీ నుంచి సచివాలయం పరిధిలో ఉన్న దివ్యాంగులందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లును ఇచ్చారని, కాగా ఇందులో ఎంతోమంది అనర్హులను సైతం అనర్హులుగా ధృవీకరించినట్లు నోటీసులు అందజేశారని, మరి కొంతమందికి తాత్కాలిక సదరం సర్టిఫికెట్లును ఇవ్వడం జరిగిందని, దీనివలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీరికి పెన్షన్ తొలగించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్హూరులైన దివ్యాంగుల పింఛన్లను ఏరి వేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా అర్హత కలిగిన ఎంతోమంది దివ్యాంగుల పింఛన్లు తొలగించి వారి పొట్ట గొట్టడం అన్యాయమన్నారు. రీ అసెస్మెంట్ ను నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన వికలాంగులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్తాఫ్ రామ సుబ్బయ్య హనుమంతు ఆసిఫ్ పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానంతోనే మానవ జీవితానికి ప్రగతి

## ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి. శ్రీనివాస్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** శాస్త్ర విజ్ఞానం లేకుండా మానవ జీవితానికి ప్రగతి లేదని యోగివేమన విశ్వవిద్యాలయ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ అన్నారు.జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం సందర్భంగా వైవియు ఎన్ఎస్ఎస్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్-9, జన విజ్ఞాన వేదిక కడప సంయుక్త ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో "మూఢనమ్మకాల నిర్మూలన శాస్త్రీయ అవగాహన" అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మన జీవితం నిద్రలేచినప్పటి నుంచి నిద్రించే దాకా ప్రతి క్రియలో శాస్త్ర జ్ఞానం ప్రభావం ఉంది. శాస్త్ర విజ్ఞానం లేకుండా మానవ జీవితానికి ప్రగతి లేదు. శాస్త్రీయ ఆలోచన రాకముందు మానవులు ప్రకృతి శరావృతంగా బలహీనంగా ఉండేవారు. దేవుడి నడిపింపు, పూర్వజన్మ ఫలితాలు, కర్మ, తలరాత వంటి ఆశాస్త్రీయ భావనలు మన సమాజాన్ని వెనక్కి నెడుతున్నాయి. వీటి మూలంగా అవివేకం, అజ్ఞానం పెరిగి మూఢనమ్మకాలు బలపడుతున్నాయన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఎ(హెచ్) ప్రకారం ప్రతి పౌరుడి కర్తవ్యంగా శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా విలువలను, అన్వేషణా భావాన్ని, సంస్కరణ స్ఫూర్తిని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.జన విజ్ఞాన వేదిక ట్రెజరర్ రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ నేటి యువత రేపటి మార్గదర్శకులు. వారు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలంటే, మానవతా విలువలు, జిజ్ఞాస, అభివృద్ధి పట్ల చైతన్యం అవసరం. అది యువత చేతిలోనే సాధ్యమవుతుందన్నారు.జేవీవీ సమతా వింగ్ నేత సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను దైనందిన జీవితంలో అనుసరించడం చాలా ముఖ్యం. విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని తెలిపారు.జన విజ్ఞాన వేదిక బాలబయ్యన్న నిర్వహించిన మాజిక్ షో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని కల్గించింది.బాబాలు, క్షుద్ర విద్యలు, అతీత శక్తుల వంటి మూఢనమ్మకాలకు శాస్త్రీయ విశ్లేషణలే ప్రత్యుత్తరం. వాటి వెనుక శాస్త్రమే ఉందనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మర్మమెరుగక మతములు కల్పించి యుర్విజనులు దుఃఖమొందుచుండ్రు,గాజుటింటి కుక్క కళవళపడురీతి విశ్వదాభిరామ వినుర వేమా..."అని యోగి వేమన పద్యాన్ని ఉదహరిస్తూ, శాస్త్రీయ దృక్పథం వ్యక్తులలో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, కృషి, సమానత్వం, సామాజిక న్యాయంపై అవగాహన పెంపొందించడంలో కీలకమని వివరించారు. శాస్త్ర పరిశోధనల వల్ల మన జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజల మధ్య మూర?త్వం, భయాల రూపంలో విస్తరించే మూఢనమ్మకాలను ఎదుర్కొని, శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు తీసుకెళ్లే దిశగా చైతన్యం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు. యువత ఈ సంస్థలతో కలిసి పనిచేస్తూ సామాజికంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర నాయకుడు రాజశేఖర్ రాహుల్, జిల్లా కార్యదర్శి బాలబయ్యన్న, వెంకటేశ్వర్లు, శివరాం, సమతా లీడర్స్ అరుణ, సునీత, కామేశ్వరమ్మ, మౌనిక ,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ సృష్టికర్త 'రాజీవ్ గాంధీ'



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతదేశంలో గ్రామీణ భారతాన్ని అద్భుతంగా సృష్టించి అభివృద్ధి చేసిన మహానేత స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ కొనియాడారు. కడపలోని ముస్లిం అనాథ శరణాలయంలో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో అక్కడి విద్యార్థులకు,అనాథలకు పండ్లు, కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్థానిక సంస్థల బలోపేతానికి కృషిచేసిన ఏకైక ప్రధానిగా, నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను సృష్టించిన ప్రధాన కర్తగా ఆయనకు పేరు ఉందన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పారన్నారు. అంతేకాకుండా దేశాన్ని సాంకేతిక పరంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేసిన అభివృద్ధిని కొనసాగించిన ప్రధానిగా స్వర్గీయ రాజీవ్ గాంధీకి పేరు ఉందన్నారు. అన్ని రంగాలను దేశాన్ని అభివృద్ధి పరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జి హమీద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ఇందిరా, సాయిరాంరెడ్డిలను సస్పెండ్ చేయాలని ఇంటర్ బోర్డు కమిషనర్‌కు పిడియస్‌యు వినతి




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, లెక్చరర్ సాయిరాం రెడ్డిల సహాయంతో విద్యార్థులను దాడి చేశారని సస్పెండ్ చేయాలని బుధవారం తాడేపల్లిలో ఇంటర్ బోర్డు కమిషనర్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ కు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్ (విజయవాడ) వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులను ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదుని సాకుతో లెక్చరర్ సాయిరాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపద జాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి 17రోజులు కావస్తున్నా,విచారణ కానీ చర్యలు తీసుకోలేదని,ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబుకు ఫిర్యాదు చేసిన ఆ ప్రిన్సిపాల్ ఇందిరాకే వత్తాసు పలుకుతున్నారన్నారని వాపోయారు.అక్కడే ఉన్న ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబును పిలిచి,ఈ వ్యవహారం అంతా పూర్తి ఆధారాలతో సహా వివరాలతో విచారణ జరిపి తమ దృష్టికి త్వరగా తీసుకురావాలని, ఆదేశించారు.ఏది ఏమైనా విద్యార్థులను ఇలా దాడి చేయడం సరైనది కాదని ఇంటర్ బోర్డు కమిషనర్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ ఆక్షేపించారు .

## హరిహర పుత్రునికి విశేష పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధ వారం ఉదయా స్తమాన స్వామివారికి పంచా మృతాభిషేకం, సహస్రనా మార్చన, పుష్పా లంకరణ, కర్పూర హారతులు తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి మాట్లాడుతూ ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి విశేష పూజలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని, ఆలయానికి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, రానున్న కార్తీకమాసాలలో అయ్యప్ప మాలలు ధరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడం జరుగుతుందని, అయ్యప్ప ఆశీస్సులతో అయ్యప్ప మాలలు ధరించే స్వాములకు ఆలయ ప్రాంగణంలో కావలసినటువంటి సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణకులు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

### ఆర్.డి.ఓ. జి.చిన్నయ్య



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మూఢ విశ్వాసాల నిరోధక చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనే పోస్టర్ కరపత్రాల ఆవిష్కరణ.. నేడు విద్యావంతులు కూడా అశాస్త్రీయ దృక్పథాన్ని కలిగిఉండటం అవిజ్ఞానం. జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం.జన విజ్ఞాన వేదిక పులివెందుల వారి అధ్వర్యంలో తయారు చేసిన జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం సందర్భంగా ఎర్పాటు చేసిన " ప్రశ్ననించు.. ఎందుకని "..? అనే కరపత్రాలను జన విజ్ఞాన వేదిక జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా, పులివెందుల అధ్యక్షులు యూనస్ తో కలిసి పులివెందుల లిఆర్.డి.ఓ. జి.చిన్నయ్య వారి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. " మనం నిత్య జీవితంలో ఉదయం లేవడం నుండి రాత్రి పడుకునే వరకు ప్రత్యక్షంగా గానీ లేదా పరోక్షంగానో మనము ఉపయోగించే ఎన్నో వస్తువులు, పరికరాలు సైన్సు సూత్రాలపైన ఆధారపడి తయారు చేసిన వాటినే మనం వాడుతున్నాం. శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణల ఫలితాల కోసం కొన్ని సందర్భాలలో కొన్ని సంవత్సరాలపాటు శ్రమించి వారి వ్యక్తిగత సుఖాలను సైతం త్యాగం చేస్తారు. కొంతమంది శాస్త్ర వేత్తలు తమ జీవితాలను సైతం త్యాగం చేసినవారున్నారు. ఇంకొందరైతే తమ తదనంతరం వారు చేసిన పరిశోధనల ఫలితాలను మానవజాతికి అందించినవారున్నారు. మన ముందు తరం శాస్త్రవేత్తలు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కేవలం సమాజ శ్రేయస్సు కోసం వారు ఎంతో కృషి చేస్తేనే నేడు మనమంతా విలాస వంతమయిన జీవితాన్ని అనుభవించ గలుగుతున్నాం. అటువంటి సమాజంలో నేడు ప్రజలు ,విద్యా వంతులు కూడా విశ్వాసాలు, నమ్మకాల, మతాలు,సంప్రదాయాలు,ఆచారాలు లని నేటి అనాగరిక ,అంధ విశ్వాసాలను పాటించడం మానవజాతి పురోభివృద్ధికి తీరని నష్టం అని , ప్రతి శాస్త్రీయ దృక్పథాన్ని, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలని, విద్యా వంతులు, సామాజిక సేవా సంస్థలు కృషి చేయాలని ,జన విజ్ఞాన వేదిన లాంటి సైన్స్ ప్రచార వేదికల కృషి ఎంతో అభినందనీయమని.. కొనియాడారు.

## శ్రీకృష్ణ దేవ రాయలవారి బలిజ సత్రంల లో జరుగు అన్నదానం ప్రతి ఒక్కరు సద్విని చేసుకోవాలి

### రాయల్ పీపుల్స్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ పిలుపు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సేవా సంఘం నందు జరుగు నిత్య అన్నదానం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాయలసీమ రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్, మరియు రాయలసీమ ఐక్య పోరాట వేదిక అధ్యక్షులు సమతం రాము పిలుపునిచ్చారు. బుధవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానిక బ్రహ్మంగారిమఠం బలిజ అన్న దాన సత్రం సందర్శించి అక్కడ జరిగే నిత్య అన్నదానంలో పాల్గొన్నారు . అనంతరం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న బలిజ సత్రం అధ్యక్షుడు ధర్మిశెట్టి అశోక్ రాయలను వారు అభినందించారు . అలాగే వివిధ రాష్ట్రాల్లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సత్రంలో జరిగే కులమతల కు అతీతంగా జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం రెడ్డి శేఖర్ రాయల్, రాము ను స్థానిక బలిజ సత్రం మేనేజర్ కొక్కు రవి రాయల్, ఆకుల శివ రాయల్, శ్రీనివాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు " దయాళ్ స్పర్శ్ యోజన" ఫిలాటెలీ స్కాలర్షిప్ పథకం




**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** భారతీయ డాక్ విభాగం, కడప డివిజన్ నుండి 6 వ తరగతి నుండి 9 వ తరగతుల వరకు చదువుతున్న మేధావి విద్యార్థుల కోసం "దీన్ దయాళ్ స్పర్ యోజన" ఫిలాటెలీ స్కాలర్షిప్ పథకాన్ని 2025-26 విద్యా సంవత్సరం కోసం ప్రకటించిందని కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ జి.రాజేష్ తెలిపారు.బుధవారం ఆయన ప్రధాన తపాలా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మంచి విద్యా రికార్డు ఉన్న మరియు ఫిలాటెలీని అభిరుచిగా కలిగిన 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు ఫిలాటెలీ క్విజ్ ప్రాజెక్ట్ ఆధారంగా స్కాలర్షిప్ అందించబడుతుంది. ప్రతి స్కాలర్షిప్ గ్రహీతకు సంవత్సరానికి రూ.6,000. లు అందించబడుతుంది. భారతదేశంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులు పాఠశాలలో ఫిలాటెలీ క్లబ్ సభ్యుడిగా ఉండాలి లేదా వ్యక్తిగత ఫిలాటెలీ డిపాజిట్ ఖాతా కలిగి ఉండాలి. 2025 చివరి పరీక్షలలో కనీసం 60 శాతం మార్కులు లేదా సమానమైన గ్రేడ్ సాధించి ఉండాలి.ఫిలాటెలీ వ్రాత పరీక్ష...తేదీ: సెప్టెంబర్ 30, 2025 దరఖాస్తు చివరి తేదీ: సెప్టెంబర్ 16, 2025 50 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు (ఒక గంట సమయం) ప్రతి ప్రశ్న ఒక మార్కు, నెగటివ్ మార్కింగ్ లేదు స్థాయి 2: ఫిలాటెలీ ప్రాజెక్ట్. వ్రాత పరీక్షలో ఎంపికైన విద్యార్థులు 15 రోజుల్లో ప్రాజెక్ట్ సమర్పించాలి. 4-5 పేజీలు, గరిష్టంగా 16 స్టాంపులు, 500 పదాలు రాయాలి. అన్నమయ్య జిల్లా, కడప జిల్లా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 16, 2025 లోపు స్పీడ్ పోస్ట్ ద్వారా దరఖాస్తు పంపాలి. సమాచారం కొరకు దగ్గరలోని తపాలా కార్యాలయం నందు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# మహాధర్నా పోస్టర్లు ఆవిష్కరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈనెల 25న విజయవాడలో ధర్నా చౌక్ నందు డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం పులివెందుల ఎంఆర్సి కార్యాలయం నందు 2003 డిఎస్సీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 2003 డీఎస్సీ జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వర్రెడ్డి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ప్రకారం వీరికి పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ కు సంబంధించినటువంటి ఉపాధ్యాయులు , పి. విశ్వనాథరెడ్డి, సుమలత , రాఘువేంద్రమ్మ, పి. చంద్రబాబు రెడ్డి ఎన్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సంజీవయస్వామి సేవలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** త్రేతా యుగం నాటి చరిత్ర కలిగినవెల్లాల పుణ్యక్షేత్రంలో వెలిసి ఉన్న శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిని పదవీ విరమణ పొందిన ఐపీఎస్ అధికారి రవీంద్రబాబు బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ అర్చకులు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి సాదర స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అనంతరం ధ్యాన మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రం మెమొంటోను రవీంద్రబాబుకు అందించి సత్కరించారు ఆలయ పునఃనిర్మాణానికి కాంట్రిబ్యూషన్ కింద రవీంద్రబాబు రూ 50 వేలు విరాళాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ఛైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 'కవిత్వం సమాజ హితం కావాలి'

### ఎస్వీయు విశ్రాంత ఆచార్యులు డా.మేడిపల్లి రవి కుమార్




**కడప టౌన్ , మేజర్‌న్యూస్ :** స్థానిక బ్రౌన్ లైబ్రరీ సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో లోసారి సుధాకర్ రచించిన 'ఆయుధం లాంటి మనిషి' పుస్తకావిష్కరణ సభ బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీయూ విశ్రాంత ఆచార్యులు డా.మేడిపల్లి రవి కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లా కమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి రీత్యా ఏయస్పీ గా పనిచేస్తూ కూడా తన రచనా వ్యాసంగం కొనసాగించడం కవిత్వం పట్ల ఆయనకున్న మక్కువ ను తెలుపు తోందన్నారు. విశిష్ట అతిథిగా వైవీయూ ఆచార్య డా.ఎన్. ఈశ్వర్ రెడ్డి సమాజంలో కనబడే అనేక అంశాలను కవి కళ్ళకు కట్టినట్లు తెలియజేసారన్నారు. రచయిత లోసారి మాట్లాడుతూ తాను వృత్తి పరంగా, సమాజంలో అనుభవాత్మకంగా దగ్గరగా చూసిన అనేక అంశాలే తన రచనకు ప్రేరణ అని పేర్కొన్నారు. ఆత్మీయ అతిథి ప్రముఖ న్యాయవాది సంపత్ కుమార్, గౌరవ అతిథి సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగర మోహన్, ఇంటాక్ చిన్నప రెడ్డి, ఆర్జేయూపి డా.గునిశెట్టి శ్రీనివాసులు, వైవీయూ రాంప్రసాద రెడ్డి, బ్రౌన్ లైబ్రరీ డైరక్టర్ డా.పార్వతీ మాట్లాడారు.

# చిరంజీవి ఫ్యామిలీ కోసం పూజలు

### - జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచినట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం గండి పుణ్యక్షేత్రమైన వీరాంజనేయ స్వామి దేవస్థానంలో చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు రంజిత్ కుమార్, జనసేన నాయకులు కలిసి పూజలు చేశారు. అనంతరం జనసేన నేత మాట్లాడుతూ తమ పార్టీ అధినేత, డీసీఎం పవన్ కళ్యాణ్ పెద్దన్న మెగాస్టార్ చిరంజీవి సిని పరిశ్రమ, రాజకీయాల్లో ప్రత్యేకత కలిగిండారని, ఆయన జన్మదినం సందర్భంగా ముందస్తు ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు అర్చన చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రామ్ గోవిందు పాల్గొన్నారు.

# హెూరేబు గ్లోరీ ప్లేయర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ల గిరి నగర్ నందు హెూరేబు గ్లోరీ ప్లేయర్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఎస్ కే భాష అమ్మ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా అమ్మ కంటి ఆసుపత్రి వారు మేము పిలిచిన వెంటనే వచ్చి పేదలకు ఉచిత కంటీ పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఉచితంగా పరీక్షలకు దాదాపు 50 మంది మహిళలు పురుషులు రావడం జరిగిందని,వచ్చిన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని పసుపుల అనిల్ కుమార్ తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన అమ్మ కంటి ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావ ఫా. పశువుల అనిల్ కుమార్, పాస్టర్ పిడతల బాల యేసు. బి ఇమ్మానుయేలు. వీరి సల్మాన్,పొట్టి పోగు దానమయ్య మరియుసంఘ పెద్దలు పాల్గొన్నారు.

# 09 మద్యం బాటిళ్లు పట్టివేత

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం , లో గోపరం పల్లె (చెన్నుపల్లె) గ్రామానికి చెందిన పెన్న రౌతు పుల్లయ్య, వయసు 53 , తండ్రి. లేట్ చెన్నయ్య, కులం: బలిజ , వృత్తి: చిల్లర అంగడి, అను అతను అక్రమంగా మద్యం కొనుగోలు చేసి తీసుకొని వెల్లి వారి స్వగ్రామమైన గోపవరం పల్లె (చెన్ను పల్లె) గ్రామం నందు తన చిల్లర అంగడిలో పెట్టుకొని అమ్ముతూ ఉండగా బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో అతనిని పట్టుకొని అతని వద్ద నుంచి 09 మద్యం బాటిల్ల ను సీజ్ చెయ్యడం జరిగింది.అని కేసు నమోదు చేయడం జరిగిందని అని ఎస్ఐ తిమోతి తెలిపారు.

# వినాయక చవితి లోగా ఆవిష్కరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి చేతుల మీదుగా ఎం.హెచ్.కె యూత్ వరసిద్ధి వినాయక చవితి 12 వ వార్షికోత్సవ లోగో ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఐక్యమత్యంతో యువత ఉత్సవాలకు శ్రీకారం చుట్టారని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాచునూరు హరికృష్ణ, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్సీ బీజేవైఎం నాయకులు చాగలమర్రి ఓబులేష్, సాయి ,ఈశ్వర్, శ్రీనివాస్, బాలు ,అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం

### అన్నదానం, కేక్ కటింగ్ లతో ఘనంగా వేడుకలు

### శుభాకాంక్షలు మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్ :** వైసిపి జిల్లా అధ్యక్షుడు కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రానాద్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు, బుధవారం ఆయన జన్మదిన సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని అనాధ బాలుర క్షేత్రాలయం నందు నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి ఉదయం అల్పాహారం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం కమలాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబటూరు ప్రసాద్ రెడ్డి నేతృత్వంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ వేడుకలో పార్టీ ముక్య నాయకులు కార్యకర్తలు , అభిమానులు పాల్గొని రవీంద్రనాథ్ రెడ్డి గారికి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు

మైదుకూరు మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నేడు మైదుకూరు నియోజకవర్గ పర్యటన వివరాలను అయన వ్యక్తి గత కార్యదర్శి ఆది వెల్లడించారు. ఉదయం 11.00 గంటలకు బ్రహ్మంగారిమఠం మండలం దిరసవంచలి గ్రామం నందలి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ మహోత్సవంలో పాల్గొంటారని అలాగే మధ్యాహ్నం 12 గంటలకు బ్రహ్మంగారిమఠం టౌన్ నందలి సహకార సొసైటీ కార్యాలయం నందు నిర్వహించు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సోమిరెడ్డి పల్లె) చైర్మన్ గా యల్లటూరు సాంబ శివా రెడ్డి గారి ప్రమాణ స్వీకారంలో పాల్గొంటారని అలాగే మధ్యాహ్నం 1.30 గంటలకు చాపాడు మండలం అల్లాడుపల్లె టీటీడీ కళ్యాణ మండపం నందు నిర్వహించు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (అల్లాడుపల్లె) చైర్మన్ గా మార్తాల నరసింహా రెడ్డి ప్రమాణ స్వీకారం లో పాల్గొంటారని అలాగే మధ్యాహ్నం 3.00 గంటలకు దువ్వూరు టౌన్ నందలి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (దువ్వూరు) చైర్మన్ గా పోలు రామమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారని మధ్యాహ్నం 4.00 గంటలకు మైదుకూరు మున్సిపాలిటీ మార్కెట్ సర్కిల్ దగ్గర సిండికేట్ బ్యాంక్ నందు నిర్వహించు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (మైదుకూరు) చైర్మన్ గా పాశం మారుతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొం టారని తెలిపారు. అనంతరం ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ తో కలిసి సాయంత్రం 5.00 గంటలకు మైదుకూరు మున్సి పాలిటీ కడప రోడ్ బస్టాండ్ దగ్గర గల నందమూరి తారక రామారావు విగ్రహా విష్కరణ కార్యక్రమంలో పాల్గొం టారని తెలిపారు. ఈ కార్యక్ర మలో కూటమి నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన వలసినదిగా కోరారు.



## సర్ రొనాల్డ్ రాస్ సేవలు అమూల్యమైనవి



కడప టౌన్ , మేజర్‌న్యూస్ : "ప్రపంచ దోమల దినోత్సవం" సందర్భంగా జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి బాబు ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ ఛాంబర్ నందు జిల్లా మలేరియా అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్స్, వైద్య సిబ్బందితో అవగాహన సమావేశం నిర్వహిం చడమైనది. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా ఈ సందర్భంగా సర్ రోనాల్డ్ రాస్ ఫోటోను పూలదండతో సత్కరించినారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు . దోమలు పుట్టకుండా కుట్టకుండా చేసి దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధుల నుండి రక్షణ పొందుదాం, అను నినాదముతో జిల్లాలోని ప్రజలందరికీ అవగాహన కల్పించాలి, అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కడప వారు చెప్పడం జరిగినది. సర్ రోనాల్డ్ రోస్ 1897 లో ఆగస్టు 20వ తేదీన ఆడ ఆనాఫిలస్ దోమ ద్వారా మలేరియా పారసైట్ వ్యాప్తి చెందుతుందని కనుగొన్నాడు. ఇందుకుగాను 1902 లో నోబెల్ బహుమతి పొందాడు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ, ఎన్.హెచ్.ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డెమో భారతి, ఏ.ఎమ్.ఓ. వెంకటరెడ్డి, డిప్యూటీ డెమో రమణమ్మ, సిహెచ్ఓ ముని రెడ్డి, ఎపెడమిక్ సెక్షన్ సిబ్బంది, మలేరియా కార్యాలయ సిబ్బంది, జోనల్ మలేరియా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 'ఆపరేషన్ క్యాంపస్ సేఫ్ జోన్' స్పెషల్ డ్రైవ్

### నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు విక్రయించే షాపులకు జరిమానాలు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల వద్ద 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తుల విక్రయం నిషేధించ బడినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.పి ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలను పరిశీలించి సమీపంలోని టీ షాపులు, పాన్ షాపులు, కిరాణా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని వారిని హెచ్చరించారు. యువత భవిష్యత్తు కాపాడేందుకు నిషేధిత పదార్థాల విక్రయాన్ని, వినియోగాన్ని అరికట్టడం అత్యవసరమని, విద్యాసంస్థల పరిసరాలను పూర్తిగా పొగరహిత, ఆరోగ్యవంతమైన వాతావరణంగా మార్చడం ఈ ప్రత్యేక డ్రైవ్ ఉద్దేశమని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు ఉంచి విక్రయాలు జరిపినా ఆ షాపులను సీజ్ చేసి , షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన - ముడమాల ప్రభాకర్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్ : కడప జిల్లా వైసిపి అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి కడపలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువా కప్పి పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నం అవుతూ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న మీకు భగవంతుడు సంపూర్ణ ఆయురా రోగ్యాలను ఇవ్వాలని ఆకాంక్షించారు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా మీ నాయకత్వంలో కడప జిల్లాలో వైసిపి పార్టీ మరింత బలోపేతం అవుతుం దన్నారు ఈ కార్యక్రమంలో పొన్నవోలు బ్రహ్మనంద రెడ్డి, రాజారెడ్డి, సుందర్ రామిరెడ్డి, పులి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### పలుచోట్ల దుకాణాల్లో తనిఖీలు



వేంపల్లె మేజర్‌న్యూస్ : అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా యువత వీటి బారిన పడకుండా మెలగాలని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ వెల్లడించారు. బుధవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి పలుచోట్ల దుకాణాల్లో, ఖాళీ ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిషేదిత ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల పరిసరాల్లో టోబాకో తదితర వాటిని విక్రయం చేయరాదని దుకాణదారులకీ సూచనలు చేశారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదన్నారు.

# 'అమ్మ మనసు'ను ఆవిష్కరించిన పద్మ కథలు'

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప టౌన్ మేజర్‌న్యూస్ : సృష్టికి మూలమైన అమ్మ మనసును విశిష్టమైన పంథాలో కేతు పద్మమ్మ అద్భుతంగా ఆవిష్కరించారని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కడప సింగపూర్ సిటీలో ఆచార్య కేతు విశ్వనాధ్ రెడ్డి సతీమణి కేతు పద్మ రాసిన 'అమ్మ మనసు' కథల సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నిరంతరం కుటుంబం నడుపుకోవడంతోనే మహిళల జీవితాలు గడిచిపోతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో రాయలసీమ నుండి మహిళా కథకులు తయారు కావడం అభినందనీయమని, తన జీవి తంలో ఎదురైన అనేక సంఘటనలు పద్మమ్మ కథలుగ మలచడం చాలా సం తోషమన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రామమునిరెడ్డి తన ప్రసంగంలో కేతు విశ్వనాధ్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ పద్మమ్మ కథలు రాయడం శుభ పరిణామన్నారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన ప్రసిద్ధ కథా రచయిత పాలగిరి విశ్వప్రసాద్ మాట్లా డుతూ అప్పట్లో కేతు విశ్వనాథ రెడ్డి ప్రసిద్ధ కథలకు ముడి సరుకు అందించింది పద్మను, ఆమె ఆయా కథలు చెప్పినప్పుడు ఆయన తాత్విక దృక్పదంతో కథలు గా మలిచారన్నారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధి కార భాష సంఘం మాజీ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ పద్మమ్మ తన భర్త కేతు రాసిన ప్రతి కథకు ఆమే తొలి పాఠకురాలని, ఆ అనుభవాలన్నీ వృధా పోలేదని, అమ్మ మనసు కథలుగా రూపు దాల్చాయన్నా రు. కేతు విశ్వనాథరెడ్డి కుమారుడు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ కథలు రాస్తుందని తెలిసి మొదట ఆశ్చర్యమేసినా కథలు చదివిన తర్వాత తన చుట్టు పక్కల జరిగే సామాజిక పరిస్థితులను అమ్మ ఇంత చక్కగా అర్థం చేసుకుందా అనిపించిందన్నారు. జిల్లా రచయితల సంఘం సం యుక్త కార్యదర్శి భూమిరెడ్డి స్వరూపారాణి మాట్లాడుతూ పద్మ రాసిన' పండు టాకు' అనే కథలో పాతకాలపు కుటుంబ ప్రేమలను, పెద్దరికాలను చక్కగా తెలియజేసిందన్నారు. పద్మమ్మ మాట్లాడుతూ కేతు విశ్వనాథ రెడ్డి భార్యగా ఆయన ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఈ కథలు రాశానన్నారు. కార్య క్రమంలో కందుల లక్ష్మీదేవమ్మ, రమాదేవి, కరుణ,ఉమాదేవి పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన సంజయ్ కాంత




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : రాజీవ్ గాంధీ 81 జయంతి వేడుకలను కాంగ్రెస్ క్రిస్టియన్ మైనారిటీ పిడి సంజయ్ కాంత ఘనంగా నివాళులు నిర్వహించారునిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానిగా ఆరేళ్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా రాజీవ్ గాంధీ వివిధ సేవల అందించారని ఓటు వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువ తను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనదేనన్నారు